# వర్కింగ్ జర్నలిస్ట్

## సమాచార స్రవంతి

సంపుటి: 14
సంచిక: 07
జులై 2025
వెల: రూ. 5/-







**బీహార్ జర్నలిస్టుల పెన్షన్ పెంపు**

జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రికి, రాష్ట్ర మంత్రులకు వినతిపత్రాలు అందజేస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు



జులై 9 జాతీయ కార్మిక సంఘాలతో చట్టాల రద్దుకు నిరసన తెలియజేసిన ఫెడరేషన్






జర్నలిస్టుల రైల్వేపాసులు పునరుద్ధరించాలని కోరుతూ కేంద్రమంత్రి చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గుంటూరు ఫెడరేషన్, ఎపిబిజెఎ ప్రతినిధులు



బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా పదవీస్వీకారం అనంతరం విశాఖపట్నంలో కలిసి అభినందనలు తెలియజేస్తున్న ఫెడరేషన్, ఎపిబిజెఎ ప్రతినిధులు



కాకినాడలో జులై 4వ తేదీ జరిగిన ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సమావేశ దృశ్యం




జాతీయ కార్మిక సంఘాల సమ్మెలో భాగంగా విశాఖపట్నం, కాకినాడలలో ఫెడరేషన్ పాల్గొన్న దృశ్యాలు



తిరువనంతపురంలో జరిగిన సీనియర్ జర్నలిస్టు ఫోరం సెమినార్‌ను ప్రారంభిస్తున్న కేరళ రెవిన్యూ శాఖ మంత్రి కె.రాజన్



# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

సంపుటి: 14 జులై 2025 సంచిక: 7


లోపలి పేజీల్లో...


తెలంగాణ అసెంబ్లీ మీడియా సలహామండలి ఏర్పాటు ......... 4
ముఖ్యమంత్రికి ఎపిడబ్ల్యుజెఎఫ్ వినతి ............. 5
జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై హామీ ................ 7
జర్నలిస్టుల ఆరోగ్యబీమా పొడిగింపు ........................ 8
కార్మిక చట్టాల రద్దుపై నిరసన ............ 9
ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్టు శివకుమార్‌పై దాడి .......................... 12
హక్కులు దుర్వినియోగం చేస్తే రక్షణ కల్పించలేం ....................... 19
భావప్రకటన స్వేచ్ఛపై సుప్రీంకోర్టు కీలకతీర్పు .................... 24
జర్నలిస్టుల వైద్య పరీక్షలకు ఏర్పాట్లు ---------------- 26
మీడియా మార్గదర్శకాలు ..................... 27
గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు అండ ఫెడరేషన్ ....... 28
జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి ...... 29



సంపాదకులు

ఎ.అమరయ్య

వర్కింగ్ ఎడిటర్స్

ఎన్.కొండయ్య ఎం.ఎ.రవూఫ్

సంపాదకవర్గం

జి.ఆంజనేయులు, ఎస్.వెంకట్రావు
వి.నవీన్‌రాజ్, ఎమ్. శ్రీనివాస్
బి.ఎన్.ప్రసాదరావు, వి.గోపి
వి.రామారావు, ఆర్.రామాంజనేయులు
బి. ఈశ్వరరావు, కె.వేణుగోపాలరావు
టి.మద్దులేటి, వి.భక్తవత్సలం
ఒ.శాంతి, ఎస్.మురళీశంకర్
కె.ఎస్.శంకరరావు, జి. శీనుబాబు
డి.మధుసూదనరావు

డిజైనర్:



PUBLISHED, PRINTED AND EDITED BY
G. Anjaneyulu on behalf of
Andhra Pradesh Working
Journalists Federation
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi Sapphire, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, A.P.

PRINTED AT
Prajashakthi, M.B. Bhavan, Near RTC Cross Roads, Hyderabad-500 020.

EDITOR
A.Amaraiah
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9347921291
RNI No. APMUL/2009/37690


# పోరు బాటే శరణ్యం

దేశంలోని కార్మిక వర్గం సమరశంఖం పూరించింది. హక్కులు కాలరాచివేయడానికి అధికారంలో ఉన్నవారే ప్రయత్నిస్తే పోరుబాట మినహా మరో మార్గం లేదు. ఊరంతా ఒక దారైతే ఉలిపికట్టెది మరోదారి చందంగా భారత ప్రభుత్వం వ్యవహరిస్తోంది. పెరిగిన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా వినియోగించుకుని పని మరింత సులువుగా చేసేందుకు చూడాల్సింది పోయి పనిభారం మరింతగా పెంచుతున్నారు. పనిగంటలు పెంచేందుకు, సదుపాయాలను తగ్గించేందుకు ఎన్ని దారులున్నాయో అన్నింటినీ వెతికిమరీ అమలు చేయాలనుకుంటున్నారు. దేశంలో కార్మికుల సంఖ్య మరింతగా పెరుగుతోంది. పారిశ్రామిక రంగానికి తోడు సేవారంగం ఎంతగానో విస్తరిస్తోంది. యజమానుల లాభార్జనకే ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. కార్మికుల హక్కులు, సదుపాయాలను తుంగలో తొక్కి వారి రక్షణ కోసం ఉన్న చట్టాలను రద్దు చేసింది. వాటిస్థానంలో నాలుగుకోడ్లను అమల్లోకి తెచ్చే పనిలో పడింది. ఆ బాటలోనే వర్కింగ్ జర్నలిస్టుల కోసం జాతీయ స్థాయిలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం 1955, వేతనాల చెల్లింపు చట్టం 1958 చేరాయి. జర్నలిస్టులకున్న చట్టాలను రద్దు చేయాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని, ఇది విలక్షణమైన వృత్తి కనుక ఈ వృత్తి పరిరక్షణకు ఈ చట్టాలు తప్పనిసరి అని సుప్రీంకోర్టు చెప్పిన మాటలు పాలకుల చెవికి ఎక్కలేదు. ఈ చట్టాలు రద్దుచేయమని కోరిన యజమానుల కోర్కెను మన్నించి జర్నలిజం వృత్తిని విధ్వంసం చేయాలనుకుంటున్నారు. జస్టిస్ గురుభక్ష్ మజీఠియా వేతన సిఫారసుల అమలు కేసు సందర్భంగా సుప్రీంకోర్టు విస్పష్టంగా జర్నలిస్టు వృత్తిని కాపాడేందుకు చట్టబద్ధ రక్షణ తప్పనిసరి అని చెప్పింది. వేతన సిఫారసుల అమలుకు రాష్ట్రాల ప్రభుత్వాలను సంసిద్ధం చేసి, విస్తృతమైన మీడియా మొత్తాన్ని ఒక ఛత్రం కిందకు తీసుకువచ్చే దిశగా యోచన చేయాల్సిన ప్రభుత ఉన్న చట్టాలను కూడా రద్దుల పద్దులో చేర్చింది. సోషల్ మీడియా ప్రభావాన్ని తమ స్వప్రయోజనాలకు అనుగుణంగా మలుచుకునే ప్రయత్నంలో మీడియా వ్యవస్థ మొత్తాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారు. జర్నలిస్టు వృత్తి ప్రమాణాలు, విలువలు రోజు రోజుకు దిగజారిపోతున్నాయని నానా యాగీ చేసే నాయకులు వాటిని కాపాడేందుకు చేస్తున్న ప్రయత్నాలను వివరించగలరా? మీడియాలో పనిచేస్తున్నవారి స్థితిగతులను తెలుసుకునే ప్రయత్నం చేసే నాథుడే లేకుండా పోయాడు. మొదటి ప్రెస్ కమిషన్ సిఫారసులు అమలు చేశామని గొప్పలు చెప్పుకునే నాయకులు రెండో ప్రెస్ కమిషన్ సిఫారసులను ఎందుకు తుంగలో తొక్కారు? 80వ దశకం నుంచి ఇప్పటికీ మీడియా రంగంలో ఎంతో మార్పు చోటు చేసుకుంది. తదనుగుణమైన విధానాల రూపకల్పన మరిచి ఉన్న చట్టాలను రద్దు చేయడం ఎంతమాత్రం ఈ రంగానికి శ్రేయస్కరం కాదు.

# తెలంగాణ అసెంబ్లీ మీడియా సలహా మండలి ఏర్పాటు

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మీడియా సలహా మండలి చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్టు, ద న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పొలిటికల్ ఎడిటర్ ఐరెడ్డి శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జులై4న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఐ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి దాదాపు 16 సంవత్సరాలకు జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. గతంలో ఆంధ్రజ్యోతి, సాక్షి, డెక్కన్ క్రానికల్ పత్రికల్లో వివిధ హోదాల్లో పని చేశారు. రాష్ట్ర రాజకీయ ముఖచిత్రంపై సంపూర్ణ అవగాహన కలిగిన శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుతం న్యూ ఇండియన్ ఎక్స్ప్రెస్ ఆంగ్ల పత్రికలో పొలిటికల్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. స్పీకర్ ఉత్తర్వుల ప్రకారం రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు.

కాగా, 15 మందితో ఏర్పాటు చేసిన మీడియా సలహా మండలిలో చైర్మన్‌గా ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్‌గా పోలోజు పరిపూర్ణాచారి, సభ్యులుగా సీనియర్ జర్నలిస్టులైన అయితరాజు రంగారావు, బొడ్లపాటి పూర్ణచంద్రారావు, ఎల్ వెంకట్రాం రెడ్డి, పొలంపల్లి ఆంజనేయులు, ఎం పవన్ కుమార్, భీమనపల్లి అశోక్, బుర్ర ఆంజనేయులు గౌడ్, సురేఖ అబ్బూరి, మహమ్మద్ నయీమ్ వజాహత్, బి.బసవపున్నయ్య , ప్రమోద్ కుమార్ చతుర్వేది, సుంచు అశోక్, బీహెచ్ఎంకే గాంధీ నియమితులయ్యారు.



శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం లో సభ్యత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఫెడరేషన్ నాయకులు

# యు.కొత్తపల్లిలో సభ్యత్వ నమోదు

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లిలో మండల ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం సురక్ష ప్యాలస్‌లో జులై 12న నిర్వహించారు. ఇక్కడ జన స్పందన విలేకరిగా పనిచేస్తున్న మామిడాల చక్రధర్ రావు ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్నారు. సభ్యత్వ నమోదు సందర్భంగా ఫెడరేషన్ ఆయనకు ఐదు వేల రూపాయల చెక్కును సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో యు.కొత్తపల్లి మండలంలో 22 మంది సభ్యత్వాలను నమోదు చేయించుకున్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సత్య హాజరయ్యారు. మండలంలో ఉన్న మొత్తం విలేకరులు ఫెడరేషన్ సభ్యత్వం తీసుకోవడం ఒక రికార్డు అంటున్నారు.




# సీనియర్ జర్నలిస్టు ఫోరం సెమినార్

సీనియర్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో తిరువనంతపురంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ సెమినార్ జరిగింది. జూన్ 27న జరిగిన ఈ సెమినార్‌ను కేరళ రెవెన్యూ శాఖ మంత్రి కే రాజన్ ప్రారంభించారు. జ్యోతి పరిధిలో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కేరళలోని ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఇప్పటికే కేరళలో జర్నలిస్టుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను చేపట్టి కొనసాగిస్తున్నామని ఆయన వివరించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సీనియర్ జర్నలిస్టులు ఈ సెమినార్కు హాజరైనారు.

# జర్నలిస్టుల గృహనిర్మాణానికి మంత్రివర్గ ఉపసంఘం

ఆంధ్ర ప్రదేశణలోని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు.

రెవిన్యూ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ నిరుపేదలకు ఇళ్లు ఇచ్చే వ్యవహారం ఎలా సాగుతున్నదనే అంశాన్ని గురించి తెలుసుకున్నారు. అదేసమయంలో జర్నలిస్టుల ఇంటిస&థలాల కేటాయింపు వ్యవహారం ప్రస్తావనకు వచ్చింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్ర రాజధానిలో పనిచేసే జర్నలిస్టులకు హ్యాపీనెనణ్టలో రాయితీ ఇస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంబంధించి టిట్కో ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. అందులో 1900 మందికి ఇళ్లు కేటాయించేందుకు అరు&హలని ఖరారు చేసి వారికి సమాచారం కూడా పంపారు. సమాచార శాఖకు జర్నలిస్టుల ఇంటిస&థలాల వ్యవహారం నిమిత్తం కొంతమొత్తం నిధులు కూడా మంజూరు చేశారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ ప్రతిపాదన అక్కడితో నిలిచిపోయింది. ఆ ప్రభుత్వం జర్నలిస్టుకు మూడు సెంట్ల ఇంటి స&థలం ఇచ్చేందుకు వీలుగా జీవో జారీ చేసింది. ఆనణలైనణలో దరఖాస్తులు కూడా స్వీకరించింది. జీవో వాస్తవరూపం దాల్చకముందే ఎన్నికలు రావడం, ఆ ప్రభుత్వం పోయి తిరిగి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టింది. జర్నలిస్టుల ఇంటిన&థలాల కేటాయింపునకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను దృష్టిలో పెట్టుకుని ఏ విధంగా ఇంటిస&థలం కేటాయించేందుకు అవకాశం ఉంటుందో పరిశీలించమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రులకు సూచించారు. ఇబ&బందులు లేకుండా ఇంటిస&థలం కేటాయించేందుకు వీలుగా మంత్రివర్గ ఉపసంఘాన్ని ముగ్గురితో నియమించారు.

**ముగ్గురితో మంత్రి వర్గ ఉపసంఘం**

జర్నలిస్టుల ఇంటి స&థలాల కేటాయింపు వ్యవహారం ఖరారు చేసేందుకు ముగ్గురు మంత్రులతో ఉపసంఘాన్ని ముఖ్యమంత్రి నారా చం&ంరదబాబునాయుడు నియమించారు. రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సమాచార గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి, పురపాలక, పట్టణాభివృది&థ శాఖ మంత్రి నారాయణలతో ఉప సంఘం ఏర్పాటైంది. ఈ ఉపసంఘం త్వరలో సమావేశమై జర్నలిస్టుల ఇంటిస&థలాల వ్యవహారం ఒక కొలిక్కి తెస్తారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 13వేల మంది అక్రిడిటేషనణ ఉన్న జర్నలిస్టులున్నారు. గతంలో ఈ సంఖ్య 19వేలు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూల వైఖరితో వ్యవహరిస్తామని సచివాలయంలో సమాచార మంత్రి నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలోనే స్పష్టం చేశారు. కనుక అక్రిడిటేషన్ల సంఖ్య 20 వేల వరకు చేరే అవకాశం ఉంది. సగటున జిల్లాకు 800 మందికి మించరు. ఒక్క రాజధానిలోనే జర్నలిస్టుల సంఖ్య కొంత ఎక్కువ ఉంటుంది. మిగిలిన అన్ని చోట్ల స&థలకేటాయింపునకు ఎలాంటి ఇబ&బంది ఉండదు. ఏది ఏమైనా ప్రభుత్వం చొరవ తీసుకుని జర్నలిస్టుల గృహనిర్మాణ సమస్య పరిష్కరించాలని ఎంతోకాలంగా రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారు.



**కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన నియోజకవర్గ ఫెడరేషన్ నాయకులు**

# ముఖ్యమంత్రికి ఎపిడబ్ల్యుజెఎఫ్ వినతి

మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమానికి కొత్తచెరువు పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పాత్రికేయ సమస్యలపై సత్యసాయి జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయుకులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. జులై 10న ముఖ్యమంత్రి తిరుగు ప్రయాణంలో విమానాశ్రయంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయుకులు పి. శ్రీనివాసులు, బసయ్య, నాగార్జున తదితరులు విమానాశ్రయం వద్ద వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ప్రధానంగా జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ మంజూరు చేయాలని, పాత్రికేయులకు మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అలాగే ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని, జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా జర్నలిస్టుల హౌసింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, సంక్షేమ కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని, మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని, జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా పెన్షన్ సౌకర్యం కల్పించాలని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చామన్నారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వినతిపత్రం స్వీకరించారన్నారు. త్వరలోనే మీ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ చూపుతామని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం. మహేష్, సాయి ప్రసాద్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి అభినందన

భారతీయ జనతాపార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పివి మాధవ్‌ను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్సు అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఎపిబిజెఎ జిల్లా అధ్యక్షుడు ఈరోతి ఈశ్వరరావు విశాఖలోని బిజెపి కార్యాలయంలో కలిసి అభినందనలు తెలియజేశారు. పుష్పగుచ్ఛంతో ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా



జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి వారు ఆయనకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులకు రాయితీపై రైలు ప్రయాణాలకు అనుమతిస్తుందని, కరోనా సమయంలో ఆ సదుపాయాన్ని రద్దు చేసిందని, సాధారణ పరిస్థితుల నెలకొన్న అనంతరం ఆ సదుపాయాన్ని తిరిగి పునరుద్ధరించలేదని చెప్పారు. దీనికి స్పందనగా బిజెపి నూతన అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరిస్తానని కరోనా సమయంలో రద్దు చేసినటువంటి రైల్వే పాసులు విషయంలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇంటిస్థలాల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారానికి ప్రయత్నిస్తామన్నారు. పెన్షన్ సదుపాయం జర్నలిస్టులకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. సీనియర్

ఫోటోగ్రాఫర్ నసీర్ మృతి

హైదరాబాద్‌లో మున్సిఫ్ డైలీ న్యూస్ పేపర్





# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై హామీ

రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఆరోగ్య భీమా సమగ్ర భీమా పథకాల కొనసాగింపునకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర సమాచార గ్రహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధి వర్గానికి తెలియజేశారు. వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ నియామకం కూడా త్వరలో పూర్తి చేయనున్నట్టు ఆయన చెప్పారు. ఈ మేరకు సమాచార శాఖ డైరెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధి వర్గం జూలై 9వ తేదీన సచివాలయంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు ఇంటి నిర్మాణానికి సంబంధించి మంత్రుల సబ్ కమిటీలోని సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణలను విడిగా కలిసి వారి ముందు ఫెడరేషన్ ప్రతిపాదనలను పెట్టింది. ఆ సందర్భంగా రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు గల అవకాశాలను తెలియజేసింది. మండలాల్లో పనిచేస్తున్నవారి సంఖ్య అధికంగా ఉన్నందున వారికి ఎక్కడికక్కడ ఇంటిస్థలం కేటాయిస్తే మండలంలో ఒకటి,

**మంత్రుల సబ్‌కమిటీ**



రెండెకరాలకు మించి అవసరం ఉండదని స్పష్టం చేసింది. నియోజకవర్గ కేంద్రాల్లో బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టులున్నారని కనుక అక్కడ జర్నలిస్టుల సంఖ్య కొంత ఎక్కువగా ఉంటుందని అయినప్పటికీ సరిపడా భూమి అందుబాటులో ఉన్నదన్నారు. పురపాలక సంఘాలు, జిల్లా కేంద్రాల్లో భూమి అందుబాటు సమస్య ఉంటే అక్కడ పనిచేసే జర్నలిస్టులకు సమీప రూరల్ మండలంలో కేటాయించడం ద్వారా ఆ పట్టణాన్ని ఆనుకుని జర్నలిస్టులతో కూడిన టౌన్‌షిప్ అభివృద్ధి అవుతుందని చెప్పారు. రాష్ట్ర రాజధానిలో దాదాపు 1500 మందికి పైగా జర్నలిస్టులున్నారని వీరికి నగరం నాలుగు వైపులా కాలనీలు అభివృద్ధి చేస్తే రాజధాని విస్తరణలో జర్నలిస్టులు కూడా భాగం పంచుకున్నట్టవుతుందని వివరించారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో పనిచేసే జర్నలిస్టులకు సమీప మైదాన ప్రాంత మండలాల్లో ఇంటిస్థలం కేటాయించవచ్చు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలోనే విజయవాడలో సొసైటీగా ఏర్పడిన జర్నలిస్టులకు నున్నలో స్థలం కేటాయించారు. విశాఖపట్నంలోని జర్నలిస్టుల సొసైటీకి స్థలం కేటాయించారు. హిందూపురంలోని జర్నలిస్టులకు కూడా స్థల కేటాయింపు జరిగింది. విశాఖపట్నం సొసైటీ స్థలానికి ప్రభుత్వం నిర్ణయించిన ధరను చెల్లించారు. కానీ మూడు సొసైటీలకు స్థలం స్వాధీనం చేయలేదు. కనుక వారికి కేటాయించిన స్థలం అప్పగించడం ద్వారా కొందరు జర్నలిస్టులకు ఇంటిస్థలం లభిస్తుంది. ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించి ఏర్పాటు చేసిన ఈ మంత్రుల సబ్‌కమిటీ ఫెడరేషన్ పేర్కొన్న అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ ఇంటిస్థలం లభించే ఏర్పాటు చేయాలని ముగ్గురు మంత్రులకు వివరించారు. జర్నలిస్టుల ఇంటి నిర్మాణానికి అవసరమైన రుణసదుపాయం కల్పించేందుకు గల అవకాశాలను కూడా పరిశీలించాలని కోరారు. ఆ మేరకు ఫెడరేషన్ ప్రతిపాదనలను రాతపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. ఫెడరేషన్ ప్రతినిధి వర్గంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకట్రావు, జి ఆంజనేయులు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎం డి నాథన్ ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ కన్వీనర్ వి శ్రీనివాసరావులు ఉన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్యబీమా పొడిగింపు



వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ జులై 16న ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద 1250 రూపాయలు వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించి లబ్ధి పొందవలసినదిగా సంచాలకులు తెలిపారు.

Head of Account: 8342-00-120-01-03-001-001, DDO Code: 2703 0802 003

ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, రెన్యువల్ చేయించుకున్న రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ జిరాక్స్ కాపీలను విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లోని రెండవ ఫ్లోర్ లో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకుల కార్యాలయంలోనూ, జిల్లా స్థాయి జర్నలిస్టులు సంబంధిత జిల్లా కేంద్రాల్లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాల్సిందిగా సంచాలకులు హిమాన్షు శుక్ల తెలిపారు.

వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం 2,500 రూపాయలు కాగా ఇందులో జర్నలిస్టు వాటా 1,250, ప్రభుత్వం వాటా 1,250 అన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఈ స్కీమ్ లో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్‌ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు.

జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తరహాలో నగదు రహితంగా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్య సేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత అవుట్ పేషెంట్ సేవలు కూడా పొందవచ్చని ఆయన వివరించారు. ఈ పథకానికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా, అదే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని హిమాన్షు శుక్ల ఆ ప్రకటనలో కోరారు.

## హారిక ఎడిటర్ రాజు మృతి



పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం హారిక ప్రభంజనం పక్షపత్రిక సమాచారశక్తి దినపత్రిక ఎడిటర్ ఇల్లందల రాజు గుండెపోటుతో జూలై 18వ తేదీ ఆకస్మాత్తుగా మరణించారు. ఆయన మృతి పట్ల పశ్చిమగోదావరి జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్ గుండా రామకృష్ణ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## 6టీవీ రిపోర్టర్ రమేష్ మృతి

పిడుగురాళ్ల పట్టణానికి చెందిన 6టీవీ రిపోర్టర్ సీనియర్ జర్నలిస్ట్ కొత్తపల్లి రమేష్ గుండెపోటుతో జులై 25న కన్నుమూశారు. 30 సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో, చానళ్ళలో పనిచేసిన రమేష్ మృతి పట్ల స్థానిక జర్నలిస్టులు సంతాపం తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పల్నాడు జిల్లా కన్వీనర్ బి ఎన్ ప్రసాద్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.

# కార్మిక చట్టాల రద్దుపై నిరసన




కేంద్ర ప్రభుత్వం ఇటీవల 44 కార్మిక సంఘాలను రద్దు చేసింది. అందులో జర్నలిస్టులకు సంబంధించిన వర్కింగ్ జర్నలిస్టు సర్వీస్ కండిషన్స్ యాక్ట్ 1955, వేతనాల చెల్లింపు చట్టం 1958 ఉన్నాయి. ఈ చట్టాల స్థానంలో ప్రభుత్వం నాలుగు కోడ్లు తీసుకువచ్చే ప్రయత్నంలో ఉంది. ఈ కోడ్లు దేశంలోని కార్మికుల అవసరాలను ఎంతమాత్రం తీర్చకపోగా మరింత భారాన్ని పెంచుతాయి. దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు కార్మికులకు నష్టం కలిగించే కోడ్లను వ్యతిరేకిస్తూ కార్మిక చట్టాల రద్దుకు నిరసనగా వరుస ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా జులై 9వ తేదీ దేశవ్యాప్త సమ్మెకు పిలుపిచ్చారు. జర్నలిస్టుల జాతీయ సంఘం నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ కూడా ఈ ఆందోళనలో భాగం పంచుకుంటోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్.ఎ.జెకు అనుబంధ సంస్థలైన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని కేంద్రాలలో జులై 9 ఆందోళనలో జర్నలిస్టులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కాకినాడ, చిత్తూరు, గుంటూరు, ఒంగోలు, అనంతపురం, అనకాపల్లి, విజయనగరం, కర్నూలు తదితర నగరాలతో పాటు చిన్న పట్టణాలలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శనలో జర్నలిస్టులు భాగస్వాములయ్యారు.

పత్రికారంగంలో పనిచేసేవారి స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం 1955లో వర్కింగ్ జర్నలిస్టుల చట్టం తీసుకొచ్చింది. ఈ రంగంలో పనిచేసేవారి జీతనాతాలు, ఇతర సదుపాయాల నిమిత్తం వేతనాల చెల్లింపు చట్టం 1958 అమల్లోకి వచ్చింది. అనంతర కాలంలో పలు వేతన సంఘాల నియామకం, వాటి అమలుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. అయితే పాలేకర్ వేతన సంఘం ఏర్పాటు నుంచి జస్టిస్ బచావత్, జస్టిస్ గురుభక్ష్ మతీజియా వేతన సంఘాల సిఫారసులను పార్లమెంటు ఆమోదించినప్పటికీ అమలుకు కోర్టులను ఆశ్రయించక తప్పలేదు. అయినప్పటికీ వేతన సిఫారసుల అమలు అంతంత మాత్రంగానే ఉంది. ఈ కేసుల విచారణ సమయంలోనే యాజమాన్యాలు వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని రద్దు చేయమని కోర్టును అభ్యర్థించాయి. ఈ విషయమై పరిశీలన చేసిన సుప్రీంకోర్టు జర్నలిజం ఒక విలక్షణమైన వృత్తి అని, ఈ వృత్తి సక్రమంగా కొనసాగాలంటే చట్టాల అవసరం తప్పనిసరి అని స్పష్టం చేసి చట్టం రద్దు చేయాల్సిన అవసరం లేదని చెప్పింది. కొద్దికాలం కూడా గడవక ముందే పత్రికారంగానికున్న రెండు చట్టాలు రద్దుల జాబితాలో చేరిపోయాయి. మీడియా ప్రింట్, బ్రాడ్‌కాస్ట్, డిజిటల్



మీడియాలుగా శాఖోపశాఖలుగా విస్తరించిన పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అన్నింటినీ ఒక ఛత్రం కిందకు తీసుకువచ్చి క్రమబద్ధం చేయాలని నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు భిన్నంగా పత్రికారంగానికి పరిమితంగా ఉన్న చట్టాలను కూడా రద్దు చేయడం ఈ రంగంలో పనిచేస్తున్నవారికి ఎంతో నష్టం కలిగిస్తుంది. కార్మిక




చట్టాల రద్దులో భాగంగా పత్రికారంగానికి కున్న రెండు చట్టాలను రద్దు చేయడంతో ఈ రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులు, ఇతర సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. జాతీయ కార్మిక సంఘాలతో పాటు భుజం భుజం కలిపి నడుస్తూ హక్కుల పరిరక్షణకు దిగారు.

**జంగారెడ్డి గూడెం**

ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం పట్టణంలో కార్మికులకు తోడుగా ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం పట్టణంలో కార్మికులతో కలిసి ఏపీడబ్ల్యుఎఫ్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ డివిజన్ అధ్యక్షులు పి ఎన్ వి రామారావు చింతలపూడి నియోజకవర్గ కార్యదర్శి గొల్లమందల శ్రీనివాసరావు సంఘ సభ్యులు ఉప్పల కృష్ణ, కలపాల శ్రీనివాసరావు, కె రవి కిరణ్, జుజ్జువరపు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కే శంకర్రావు జిల్లా కేంద్రమైన ఏలూరులో కార్మిక సంఘాల నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

**సదుంలో**

చిత్తూరు జిల్లా సదుం మండల కేంద్రంలో కార్మిక చట్టాల రద్దును నిరసిస్తూ వాటిని పునరుద్ధరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ సభ్యులు ప్రదర్శనగా వెళ్లి సదుం తహసీల్దార్ ప్రమీలకు వినతి పత్రం అందజేశారు.

**చిత్తూరులో**

చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద కార్మికుల నిరసన కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పాల్గొన్నారు. పుంగనూరులో జరిగిన నిరసన కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సలీంభాషా, జర్నలిస్టులు పాల్గొన్నారు. సదుం మండల కేంద్రంలో ఎపిడబ్ల్యుజేఎఫ్ నేతలు తాహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చిత్తూరు జిల్లా కేంద్రంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు కవరకుంట్ల జయరాజ్ నాయకత్వంలో కార్మిక సంఘాలతో పాటు జరిగిన ఆందోళనలో పాల్గొన్నారు. చిత్తూరులో జరిగిన నిరసన కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి యాదవేంద్రరెడ్డి, జిల్లా కోశాధికారి కృపానందరెడ్డి, చిత్తూరు నియోజకవర్గ కార్యదర్శి బాలసుబ్రమణ్యం, కోశాధికారి నాగరాజు, సహాయ కార్యదర్శి ఉమాశంకర్, ఉపాధ్యక్షుడు మురళికృష్ణ, సంయుక్త కార్యదర్శి విజయ్. కుబేంద్రన్, జర్నలిస్ట్ నేతలు దామోదర్, జ్ఞాన ప్రకాష్, సత్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**విశాఖపట్నంలో**

కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మె నేపథ్యంలో రైల్వే డీఆర్ఎం కార్యాలయం నుండి జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ




బొమ్మ వరకూ నిర్వహించిన ప్రదర్శనలో ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖపట్నం జిల్లా యూనిట్ పాల్గొంది. ఈ ర్యాలీలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పి. నారాయణ్ కార్యదర్శి జి. శ్రీనివాస్, స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్, ఇతర నాయకులు రాజశేఖర్, త్రినాథ్, మధు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు. రద్దు చేసిన ఈ చట్టాలను పునరుద్దించాలని, జర్నలిస్టుల హక్కులు కాపాడాలని నినాదాలు చేసారు.

**కర్నూలులో**

కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన జర్నలిస్టు చట్టాలను వెంటనే పునరుద్దరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోరంట్లప్ప, ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు డి.హుస్సేన్ డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు కార్మిక, ఉద్యోగ, పెన్షనర్లు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని నిరసన వ్యక్తం చేసింది. కార్యక్రమంలో జిల్లా




కోకన్వీనర్ రమేష్, జిల్లా నాయకులు సునీల్ కుమార్, నగర గౌరవ అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి ఎర్రమల, సహాయ కార్యదర్శి బాబు, నాయకులు ప్రతాప్, మహ్మద్ రఫీ, పురుషోత్తం, బ్రహ్మయ్య, అనిల్ నర్సిరెడ్డి,




మద్దిలేటి యాదవ్ పాల్గొన్నారు.

**కాకినాడలో**

కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా బుధవారం చేపట్టిన సమ్మెలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) కాకినాడ జిల్లా కమిటీ నాయకులు పాల్గొని కార్మిక సంఘాలకు మద్దతు తెలిపారు. కాకినాడ మెయిన్ రోడ్డు హెడ్ పోస్టాఫీసు నుంచి బాలాజీ చెరువు సెంటర్,జీజీహెచ్, జిల్లా పరిషత్ సెంటర్ల మీదుగా కలక్టరేట్ వరకు నిర్వహించిన ప్రదర్శనలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా యూనిట్ పాల్గొన్నారు. ర్యాలీలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు కె. సత్యనారాయణ, వల్లూరి నానాజీ, పుర్రే త్రినాథ్, రాజు, మంజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నేతలతో కలిసి రద్దు చేసిన ఈ చట్టాలను పునరుద్దించాలని, జర్నలిస్టుల హక్కులు కాపాడాలని నినాదాలు చేసారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో నవీన్ రాజ్ మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి నవీన్ రాజ్, లక్ష్మణ్ మాట్లాడుతూ రద్దు చేసిన జర్నలిస్టుల చట్టాలను పునరుద్దరించాలని, జర్నలిస్టుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు.

**తెనాలిలో**


కార్మిక చట్టాలను నీరుగార్చిన కేంద్ర వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెనాలిలో హక్కుల రక్షణ సమ్మెకు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తమ పూర్తి మద్దతు తెలిపింది. సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెలో పలు ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు పాల్గొన్నాయి. కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన 44 కార్మిక చట్టాల్లో మీడియాకు సంబంధించిన వర్కింగ్ జర్నలిస్ట్ పేమెంట్ ఆఫ్ వేజెస్ చట్టాన్ని పునరుద్ధరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యులు డిమాండ్ చేశారు.

**గుంటూరులో**

దేశవ్యాప్తంగా బుధవారం కార్మిక సంఘాల సమ్మె సందర్భంగా గుంటూరులో ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీబిజేఏ నాయకత్వంలో ర్యాలీ నిర్వహించారు. వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి బీఆర్ స్టేడియం వరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో జిల్లా యూనిట్లు పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 44 కార్మిక చట్టాలను వెంటనే పునరుద్దరించాలని, జర్నలిస్టుల హక్కులను పరిరక్షించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కార్యదర్శి సాయికుమార్. ఎపిబిజెఎ గుంటూరు జిల్లా అధ్యక్షుడు బి. సువర్ణబాబు, కార్యదర్శి కె. శ్రీనివాస్, మహేష్, శామ్యూల్, సాయి, శివ, మురళీ, అవినాష్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రజ్యోతి ఫోటోజర్నలిస్ట్ శివకుమార్ పై దాడి



**కవరకుంట్ల జయరాజ్,**
చిత్తూరు

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్టు శివకుమార్‌పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు దాడి చేశారు. ఈ సంఘటన జులై 9న జరిగింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆయన పర్యటన వార్త కవర్ చేసేందుకు అక్కడకు వచ్చిన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్‌పై అల్లరిమూకలు దాడి చేశాయి. చిత్తూరు



జిల్లాలో మామిడి రైతంగం ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి బంగారుపాళ్యం మ్యాంగో మార్కెట్ యార్డ్‌ను జూలై 9వ తేదీ సందర్శించారు. ఈ సందర్భంగా కవరేజ్‌కి వెళ్ళిన ఫోటో జర్నలిస్ట్ శివకుమార్‌పై అల్లరి మూకలు దాడికి తెగబడ్డారు. జగన్మోహన్ రెడ్డి మార్కెట్ యార్డ్‌కి చేరుకునే లోపు దాదాపు ఐదు ట్రాక్టర్ల మామిడి కాయలను వైసీపీ శ్రేణులు రోడ్డు మీద పడవేశాయి. వాహనాలు, జనం మామిడికాయలను తొక్కడంతో అక్కడ పరిస్థితి బీభత్సంగా ఉంది. అక్కడున్న వాస్తవ పరిస్థితిని శివకుమార్ ఫోటోలు తీస్తున్న సమయంలో ఒక్కసారిగా వైసీపీ శ్రేణులు దాడికి దిగారు. ఫోటోలు తీస్తున్న శివకుమార్‌పై దాడి చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విచక్షణారహితంగా చేసిన దాడిలో శివకుమార్ గాయపడ్డారు. ఆ ప్రాంతంలో అందరికీ సుపరిచితుడైన శివకుమార్‌పై కొందరు దాడి చేస్తుంటే తెలిసిన వైసిపి పార్టీకి చెందినవారు కూడా అడ్డుకోకపోవడం విచారకరం.

ప్రస్తుత పరిస్థితుల్లో పత్రికా యాజమాన్యాలు, రాజకీయ పక్షాలు ఒకరికొకరు సహకరించుకునే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఫలితంగా మీడియా యాజమాన్యాలు ఏదో ఒక రాజకీయ పక్షాన నిలబడుతున్నది అక్షరసత్యం. మీడియా యాజమాన్యాల ప్రయోజనాలకు అనుగుణంగా ఆ సంస్థలో పనిచేసే జర్నలిస్టులు, సిబ్బంది వ్యవహరించక తప్పని పరిస్థితి. అంతేతప్ప జర్నలిస్టులు తమ మీడియా సంస్థల యాజమాన్యాలు వత్తాసు పలికే రాజకీయ పక్షాలకు ప్రతినిధులు కారు. విధినిర్వహణలో భాగంగా సమాచార సేకరణ చేసే పనిలో అన్ని రాజకీయ పార్టీల కార్యక్రమాలకు హాజరవుతారు. అన్ని రకాల సంఘటనలు, సభలు, సమావేశాల వివరాలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేస్తారు. అయినప్పటికీ ఇటీవల కాలంలో మీడియా ప్రతినిధులపై దాడులు పెచ్చుపెరుగుతున్నాయి. ఒక రాజకీయ పార్టీ మీటింగ్‌కు మరో రాజకీయ పార్టీని సమర్థించే మీడియాకు చెందిన పత్రికా ప్రతినిధులు కవరేజ్‌కి వెళ్ళినప్పుడు దాడులు జరగడం గత కొంతకాలంగా జరుగుతున్నది. ఇటీవలకాలంలో మీడియా ప్రతినిధులపై దాడులు జరిగిన సంఘటనలు అనేకం. రాజకీయ పక్షాల వార్తల ప్రచురణకు, ప్రసారానికి జర్నలిస్టులే కారణమనే పేరుతో ఈ దాడులు జరుగుతున్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పత్రికా స్వేచ్ఛ మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉంది. పత్రికా యాజమాన్యాలు వేరు జర్నలిస్టులు వేరు అన్న విషయాన్ని అన్ని రాజకీయ పక్షాలు గమనించాల్సిన అవసరం ఉంది. వార్తాసేకరణ చేసే జర్నలిస్టు విధినిర్వహణను రాజకీయ కార్యకలాపంగా పరిగణించరాదు.




సమాజాన్ని ముందుకు నడిపించే రాజకీయ పక్షాలు నిర్మాణాత్మక విమర్శలకు ప్రాధాన్యం ఇవ్వడం మరచి వ్యక్తిగత విమర్శలకు, వ్యక్తిత్వ హననానికి దిగుతున్నారు. వారు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించే మీడియా ప్రతినిధులను శత్రువులుగా చూస్తున్నారు. దాడులకు తోడు కేసులు బనాయిస్తున్నారు. మీడియా కార్యాలయాలపై దాడులు, పత్రికలను తగులబెట్టడం వంటి సంఘటనలు కూడా అక్కడక్కడా చోటు చేసుకుంటున్నాయి. మీడియాలో పనిచేసే జర్నలిస్టులను భయపెట్టడం ద్వారా తమ ప్రయోజనాలు నెరవేరతాయని ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఇది రాజకీయ పార్టీల పరిస్థితిని మరింత దిగజారుస్తుందే తప్ప ఎంతమాత్రం వారి ప్రతిష్టను పెంచడానికి తోడ్పడదు. సమర్థత, రాజకీయ చాతుర్యం, పరిస్థితులకు అనుగుణమైన రాజకీయ వైఖరి అవసరం. రాజకీయ పక్షాల మధ్య నెలకొనే వైరుధ్యాలు వారి పనితీరును మరింత మెరుగుపరుచుకోవడానికి ఉపయోగపడాలే తప్ప మీడియాపై దాడులకు దిగడం సమంజసం కాదు. రాజకీయ నాయకులు విమర్శలను హుందాగా స్వీకరించి వాటిని సమర్థంగా తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలి. విమర్శలు స్వీకరించలేని రాజకీయ పక్షాలు కానీ నాయకులు కానీ రాణించినట్లుగా ఎక్కడా లేదు. జర్నలిస్టులు రాసే విషయాలను నిశితంగా గమనించి వాటికి అనుగుణంగా తమ రాజకీయ వ్యూహాలను రూపొందించి ప్రజలకు దగ్గరయ్యే చర్యలు చేపట్టాల్సింది పోయి జర్నలిస్టులపై దాడులకు దిగడం అటవిక చర్యగా భావిస్తున్నాం.

**ఫెడరేషన్ ఆందోళన**

ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్టు శివకుమార్‌పై దాడి జరిగిన సమాచారం తెలిసిన వెంటనే రాష్ట్రంలోని జర్నలిస్టులు స్పందించి ఆందోళన చేశారు. వివిధ ప్రాంతాల్లో ధర్నాలు, నిరసనలు నిర్వహించారు. ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ శివకుమార్ పై దాడి జరిగిన నిమిషాల వ్యవధిలోని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చిత్తూరు జిల్లా శాఖ ప్రత్యక్ష నిరసన కార్యక్రమాలకు దిగింది. చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి ప్రభుత్వాన్ని కదిలించే విధంగా పోరాట పటిమను చూపింది. అందరు జర్నలిస్టులు ఏకమై ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పుంగనూరు, సదుం కుప్పం ప్రాంతాల్లో తమ నిరసన గళాన్ని వినిపించింది. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులపై దాడులు జరగకుండా నిరోధించేందుకు, జర్నలిస్టుల రక్షణకు ఒక ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని ఫెడరేషన్ డిమాండ్ చేస్తోంది. విధినిర్వహణలో ఉండే ప్రభుత్వ ఉద్యోగులకు ఎటువంటి చట్టబద్ధమైన రక్షణ ఉంటుందో అలాంటి రక్షణ విధినిర్వహణలో ఉండే జర్నలిస్టులకు కూడా ఉండాలని ఫెడరేషన్ కోరుతోంది. దాడులను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గతంలో ఉన్న రాష్ట్రస్థాయిలో హై పవర్ కమిటీని, జిల్లాల్లో ఉన్నతస్థాయి పోలీసు అధికారుల నేతృత్వంలో జిల్లా కమిటీల ఏర్పాటును పునరుద్ధరించాలని ఫెడరేషన్ కోరుతోంది. ఈ కమిటీలు ఏర్పాటు చేస్తే ఈ దాడులను కొంతవరకు నియంత్రించే అవకాశం ఉంటుందని ఏపీడబ్ల్యూజేఎఫ్ భావిస్తున్నది.




# జర్నలిస్టులకు రైల్వే పాస్‌లు పునరుద్ధరించాలి



కోవిడ్ సమయంలో నిలిపివేసిన రైల్వే రాయితీ పాస్‌లను జర్నలిస్టులకు తిరిగి మంజూరు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఎపి బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ సంయుక్తంగా కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను గుంటూరు జిల్లా క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, " రైల్వే పాస్‌ల విషయాన్ని తప్పకుండా పార్లమెంటులో ప్రస్తావిస్తాను . నిలిపివేసిన రాయితీ పాస్‌లు మళ్లీ అమలులోకి రావడానికి నా వంతు కృషి చేస్తాను,'' అని హామీ ఇచ్చారు. వినతిపత్రంలో, గ్రామీణ, ప్రాంతీయ స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు రైలు ప్రయాణం ఎంతగానో అవసరమని, రాయితీ పాస్‌ల పునరుద్ధరణ జర్నలిస్టుల కోసం ఎంతగానో ఉపయోగపడుతుందనీ పేర్కొన్నారు. ప్రజలకు విశ్వసనీయ సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సౌకర్యార్థం పాసులను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు బోస్క సువర్ణబాబు, కార్యదర్శి కేశంసెట్టి శ్రీనివాస్, పొనుగుభాటి నాగరాజు, మోపర్తి సువర్ణరాజు, యద్దనపూడి ఆరుద్ర, గాజుల బ్రహ్మం, బిరుదుల రాజేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

---

# ఎపిబిజెఎ గుంటూరు నగర కమిటీ ఎన్నిక



గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ గుంటూరు నగర నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జులై 25న స్థానిక ఏపీ ఎన్జీవో హెూంలో జరిగింది. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా ఎపిబిజెఎ అధ్యక్షులు బోస్క సువర్ణ బాబు, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి పట్నాల సాయికుమార్, గుంటూరు జిల్లా సలహాదారు రాజా, తెనాలి ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు శ్యాంసుందర్, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎపిబిజెఎ గుంటూరు నగర కమిటీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జర్నలిస్టుల అభ్యున్నతికి అందరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ నగర అధ్యక్షులుగా బలగాం ప్రమోద్‌కిరణ్, కార్యదర్శిగా మెట్ట షణ్ముఖ కోశాధికారిగా అంగిరేకుల గోపి, గౌరవ అధ్యక్షులుగా కంచర్ల నాగరాజు, కార్యనిర్వాహక కార్యదర్శిగా మేకల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా బుడ్డల జోసఫ్ ప్రసాద్, కార్యదర్శిగా కోట సిద్దు, ప్రమాణస్వీకారం చేశారు. నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలియజేశారు. నూతన నగర కమిటీ అధ్యక్షులు బలగం ప్రమోద్ కిరణ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఫెడరేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ మరింత బలోపేతానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ బాధ్యత అప్పగించిన జిల్లా రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నాయకులు జహీర్, మహేష్, మణి సాగర్, ఆరుద్ర, శ్యాముల్, శివ, పొనుగుభాటి నాగరాజు, సువర్ణ రాజు, బ్రహ్మం, రవి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ జర్నలిస్టులకు పెన్షన్ పెంపు

'బీహార్ పత్రకార్ సమ్మాన్ పెన్షన్ పథకం కింద జర్నలిస్టుల నెలవారీ పెన్షన్‌ను పెంచుతున్నట్లు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జులై 26న ప్రకటించారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇప్పుడు నెలకు 15వేల రూపాయలు లభిస్తుంది, ఇది గతంలో ఆరువేలు ఉండగా ఇప్పుడు భారీగా పెంచారు. అంతేకాకుండా, ఈ పథకం కింద పెన్షన్ పొందుతున్న జర్నలిస్ట్ మరణిస్తే, మరణించిన వ్యక్తి భార్యకు నెలకు పదివేలు జీవితకాల పెన్షన్ లభిస్తుంది. గతంలో నెలకు మూడువేలు పొందేవారు. దీనికి సంబంధించిన ఆదేశాలను ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సంబంధిత శాఖకు తెలియజేశారు.

"బీహార్ పత్రకార్ సమ్మాన్ పెన్షన్ పథకం కింద, అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఆరువేలకు బదులుగా 15వేలు నెలవారీ పెన్షన్ అందించాలని శాఖకు సూచనలు ఇచ్చామని ముఖ్యమంత్రి నితిష్ కుమార్ తెలిపారు. ఈ పథకం కింద పెన్షన్ పొందుతున్న జర్నలిస్టులు మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి జీవితాంతం మూడువేలకు బదులుగా పదివేలు నెలవారీ పెన్షన్ అందించాలని ఆదేశించామని తెలిపారు. జర్నలిస్టులు ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తారు. వారు ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభం, సామాజిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. జర్నలిస్టులు తమ జర్నలిజాన్ని నిష్పాక్షికంగా నిర్వహించడానికి, పదవీ విరమణ తర్వాత గౌరవంగా జీవించడానికి వీలుగా మొదటి నుండి జర్నలిస్టుల సౌకర్యాలను జాగ్రత్తగా చూసుకుంటున్నామని" సీఎం నితీష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ఈపిఎఫ్ నుండి పెన్షన్ తీసుకుంటున్న వ్యక్తులు ఈ పథకం నుండి నిధులను పొందేందుకు అర్హులు కారు. ఈ దిగువ పేర్కొన్న అర్హత ప్రమాణాలు ఉన్నవారు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తుదారులు బీహార్ నివాసితులు అయి ఉండాలి. సంబంధిత జర్నలిస్టులు కనీసం ఇరవై సంవత్సరాలు సేవలో ఉండాలి. వృత్తిలో కనీసం ఇరవై సంవత్సరాల అనుభవం ఉన్న రిటైర్డ్ జర్నలిస్టులు మాత్రమే ఈ పథకానికి అర్హులు. పథకం ప్రయోజనాలను పొందడానికి దరఖాస్తుదారు 60 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి. జర్నలిస్ట్ సమాచార ప్రజా సంబంధాల శాఖ గుర్తింపు కలిగి ఉండాలి. పెన్షన్ ఉపసంహరించుకోవడానికి జర్నలిస్టులు ధృవీకరించబడిన జర్నలిస్టులుగా ఉండాలి. బీహార్ పత్రకార్ సమ్మాన్ యోజనకు అవసరమైన పత్రాలు అర్హత కలిగిన లబ్ధిదారులందరూ కలిగి ఉండవలసిన తప్పనిసరి పత్రాలు ఇవి. నివాస ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఓటరు కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు అంటే ఖాతా సంఖ్య, బ్రాంచ్ పేరు, బ్రాంచ్‌తో పాటు ఐఎఫ్ఎస్‌సి కోడ్ వివరాలు తప్పనిసరిగా ఉండాలి.

## సీనియర్ జర్నలిస్ట్ సుమిత్ చక్రవర్తి మృతి



సీనియర్ జర్నలిస్టు మెయిన్ స్ట్రీమ్ వారపత్రిక సంపాదకులు సుమిత్ చక్రవర్తి మృతి చెందారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో జూలై 28వ తేదీ రాత్రి తుది శ్వాస విడిచారు. తీవ్ర అనారోగ్యంతో ఢిల్లీలో చికిత్స పొందుతున్న ఆయనను కోల్‌కతాకు తరలించగా అక్కడి ఆసుపత్రిలో సుమిత్ చక్రవర్తి మరణించినట్లు ఆయన కుటుంబానికి తెలియజేశారు. సిపిఐ పూర్వ నాయకులు రేణు చక్రవర్తి, నిఖిల్ చక్రవర్తి కుమారుడు సుమిత్. సిద్ధాంతాలకు కట్టుబడి జర్నలిజంలో పని చేశారు. సుమిత్ భార్య విద్యావేత్త డాక్టర్ గార్గి చక్రవర్తి. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. సుమిత్ చక్రవర్తి మరణం పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.కె.పాండే ఎన్ కొండయ్య, కోశాధికారి ఎ.అమరయ్య, జండర్ ఈక్విటీ కౌన్సిల్ కో చైర్‌పర్సన్ కె.మంజరిలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.



ఆగస్టు 6న

# క్యాబినెట్లో జర్నలిస్టుల సమస్యలపై నిర్ణయం

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఆగస్టు ఆరవ తేదీన జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టులకు మేలు కలిగే నిర్ణయాలు తీసుకొంటామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు జులై 28న ఎపిడబ్ల్యుజెఎఫ్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోతుమహంతి నారాయణ్, జి. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బి.శివప్రసాద్, బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ఏపీడబ్ల్యుజెఎఫ్ సంయుక్త కార్యదర్శులు నాగేశ్వరరావు, నగేష్‌లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు తమకు తెలియంది కాదని ఇల్లు లేదా ఇంటి స్థలం, అక్రిడేషన్ కార్డులు, పింఛన్లు ఇచ్చే ప్రక్రియపై క్యాబినెట్‌లో చర్చించి ఒక నిర్ణయం తీసుకొంటామని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి జర్నలిస్టుల పింఛన్లపై పదేపదే ప్రస్తావిస్తూ వస్తున్నారని చెప్పారు. జర్నలిస్టుల కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా పథకం, దాడుల నివారణ కమిటీలు, ఓల్డ్ ఏజ్ హెూమ్ వంటివి ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు. జర్నలిస్టుల సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ హామీ ఇచ్చారు.

# సీనియర్ జర్నలిస్ట్ సుంకర మృతి




సీనియర్ పాత్రికేయుడు, మనస్తత్వశాస్త్ర రచనల అనువాదకుడు డాక్టర్ సుంకర రామచంద్రరావు (74) కన్నుమూశారు. కొంతకాలం నుంచి మూత్రపిండాల సమస్యతో బాధపడుతున్న ఆయన జూలై 23వ తేదీ తుది శ్వాస విడిచారు. రామచంద్రరావు స్వస్థలం విజయవాడ. ఆయన తండ్రి సుంకర శివరామయ్య. తెలంగాణ రైతాంగ పోరాటంలో కొరియర్‌గా పనిచేశారు. రామచంద్రరావు ఆంధ్రభూమిలో పాత్రికేయ జీవితం ప్రారంభించారు. తర్వాత ఆంధ్రజ్యోతి సెంట్రల్ డెస్క్, అంతర్జాతీయ వార్తల అనువాద విభాగాల్లో సుదీర్ఘకాలం పనిచేశారు. కొంతకాలం పాటు ఇక్ఫాయ్ యూనివర్సిటీలో అధ్యాపక బాధ్యతలు నిర్వర్తించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్రంలో పీహెచ్‌డి చేశారు మార్క్స్ ఫ్రాయిడ్ తులనాత్మక అధ్యయనం అంశంపై పిహెచ్‌డి చేశారు. సైకాలజిస్టు విల్ హెల్మ్ రైక్ ఆలోచన విధానానికి ప్రభావితుడైన రామచంద్రరావు ఆయన రచనలను తెలుగులో 'వినవోయి అల్పజీవి'గా అనువదించారు. డాక్టర్ సుంకర రామచంద్రరావు మృతి పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ సెక్రటరీ జనరల్ ఎన్ కొండయ్య, కోశాధికారి ఏ అమరయ్య, జెండర్ ఈక్విటీ కౌన్సిల్ కో చైర్ పర్సన్ కె మంజరి, ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి ఆంజనేయులు ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ కన్వీనర్లు వి శ్రీనివాసరావు, కే మునిరాజులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# ఆగస్టు 4 రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల డిమాండ్స్ డే


ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడరేషన్ ఆగస్టు 4న రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల డిమాండ్స్ డే పాటిస్తోంది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ అన్ని జిల్లా కేంద్రాల్లో జిల్లాల కలెక్టర్లకు, జిల్లాల పర్యటనల్లో ఉండే మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపిచ్చింది. అన్ని జిల్లా శాఖలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరింది. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆగస్టు 6వ తేదీన జర్నలిస్టుల సమస్యల పరిష్కారం గురించి చర్చించబోతున్నట్టు సమాచారం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు వీలుగా మంత్రులందరినీ కలిసి జర్నలిస్టుల సమస్యలపై వివరించి సమావేశంలో సానుకూల నిర్ణయం తీసుకునేందుకు వీలుగా వారికి వివరించాలని జిల్లా శాఖలను కోరింది. బీహార్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇస్తున్న పెన్షన్ మొత్తాన్ని ఆరువేల నుంచి 15వేలకు పెంచారు. ఆంధ్రప్రదేశ్‌లోని జర్నలిస్టులు చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నప్పటికీ ఆ సమస్య తీరలేదు. ప్రభుత్వం ఏర్పడి యేడాది దాటినప్పటికీ అక్రిడిటేషన్ల జీవో తీసుకురావడంలో జాప్యం జరుగుతోంది. వెంటనే జీవో తీసుకురావాలని ఫెడరేషన్ ప్రభుత్వాన్ని కోరుతోంది. ఆరోగ్యబీమా పథకం కొనసాగించేందుకు వీలుగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలియజేస్తూ సమగ్రబీమా పథకం అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ వేసేందుకు సమాచార శాఖ మంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలుచేయాలని ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది. జర్నలిస్టుల ఇంటిస్థలాల కేటాయింపు గురించి ప్రభుత్వం తమ వైఖరి ప్రకటించి స్వీకరించిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుని వారికి వెంటనే ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరుతోంది. జర్నలిస్టుల ఇంటి నిర్మాణానికి వీలుగా తక్కువ వడ్డీపై రుణాలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని ఫెడరేషన్ కోరుతోంది. ఇటీవలకాలంలో జర్నలిస్టులపై దాడులు పెరిగాయి. రాజకీయ పక్షాలు మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులను రాజకీయ దృష్టితో చూడడం మాని జర్నలిస్టుగా పరిగణించి చూడాలని కోరుతున్నాయి. జర్నలిస్టులపై దాడుల నివారణ కోసం రాష్ట్రస్థాయిలో హైపవర్ కమిటీ, జిల్లాల్లో కమిటీలు ఏర్పాటుచేయాలి. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల అవార్డులను ఇవ్వాలి. వృద్ధ జర్నలిస్టుల కోసం వృద్ధాప్య వసతి గృహాన్ని ప్రభుత్వం నిర్మించాలి. మారిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మీడియాను అధ్యయనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్‌ను నియమించి జర్నలిజాన్ని కాపాడి, జర్నలిస్టులను రక్షించేందుకు వీలైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఫెడరేషన్ కోరుతోంది

# పురకాయస్థకు ముందస్తు బెయిలు



న్యూస్ క్లిక్ వ్యవస్థాపకుడు, ఎడిటర్ ఇన్ చీఫ్ ప్రబీర్ పురకాయస్థకు రెండు వేరు వేరు కేసుల్లో ఢిల్లీ హైకోర్టు జూలై 25న ముందస్తు బెయిలు మంజూరు చేసింది. విదేశీ నిధులు స్వీకరించారంటూ ఢిల్లీ పోలీసులు పెట్టిన కేసు కూడా ఇందులో ఒకటి. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తున్న మనీ లాండరింగ్ కేసులో కూడా ఉపశమనం లభించింది. ఇప్పటివరకు దర్యాప్తులేవి పూర్తి కాలేదని ఛార్జ్ షీట్ దాఖలు కాలేదని కోర్టు పేర్కొంది. దర్యాప్తులకు హాజరు కావాల్సిందిగా దరఖాస్తుదారుని 2023 నుండి ఇంతవరకు పిలిచిన దాఖలాలు కూడా లేవని పేర్కొంది. దరఖాస్తుదారుడు గౌరవప్రదమైన వ్యక్తి. 75 ఏళ్లకు పైబడిన వృద్ధుడు. సమాజంలో ఆయన కంటూ ఒక హోదా ఉంది. ఉన్న సాక్షాధారాలు ఏవైనా డాక్యుమెంటరీ తరహాలోనే ఉన్నాయి కాబట్టి వాటిని తారుమారు చేసే అవకాశాలు లేవు. లేదా సాక్షులను ప్రభావితం చేసేందుకు కూడా అవకాశం లేదు అని కోర్టు పేర్కొంటూ ముందస్తు బెయిలు మంజూరు చేసింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో అమెరికాలోని వరల్డ్ వైడ్ మీడియా హోల్డింగ్స్ నుంచి 9.59 కోట్ల మేరకు విదేశీ నిధులను న్యూస్ క్లిక్ స్టూడియో ప్రైవేట్ లిమిటెడ్ స్వీకరించిందని పేర్కొంటూ ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. దీని ప్రాతిపదికన న్యూస్‌క్లిక్ కార్యాలయ ఆవరణలో, పలు ఇతర ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. 2021లో ఈ కేసులకు సంబంధించి పురకాయస్థ, పాండేలను అరెస్టు చేయకుండా కోర్టు తాత్కాలిక రక్షణ కల్పించింది. 2023 అక్టోబర్ మూడున పురకాయస్థకు యు ఏ పి ఏ కింద నమోదైన వేరే కేసులో ఢిల్లీ పోలీసులు ప్రత్యేక విభాగం అరెస్టు చేసింది. పురకాయస్థ అరెస్టు చట్ట విరుద్ధమైనదని, వెంటనే ఆయనను విడుదల చేయాలని 2024 మే 24న సుప్రీంకోర్టు ఆదేశించడంతో విడుదల చేసింది.

# ఫోటోగ్రఫీలో అమెరికా పురస్కారం



మార్కాపురానికి చెందిన పోలేబోయిన కృష్ణమూర్తికి ఫోటోగ్రఫీ రంగంలో అమెరికా పురస్కారం లభించింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగంలో ఫోటోగ్రఫీలో కృష్ణమూర్తి డిప్లొమా చేస్తున్నారు. ఒడిసాలోని కొండప్రాంతాల్లో నివసించే బొండా గిరిజనులకు సంబంధించిన జీవనశైలి ప్రతిబింబించే చిత్రాలను అమెరికాలోని ఇమేజ్ కొలీగ్ సొసైటీకి పంపారు. ఈ సంస్థ ప్రతియేటా ప్రపంచవ్యాప్తంగా వివిధ అంశాలపై ప్రతిభ చూపిన ఫోటోగ్రాఫర్లకు పురస్కారాలను అందజేస్తుంది. అందులో భాగంగా కృష్ణమూర్తి పంపిన చిత్రాలు ఎంపికయ్యాయి. విశ్వవిద్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో వైస్‌ఛాన్సలర్ కె.గంగాధరరావు, రెక్టార్ కె.రత్నషీలామణి, రిజిస్ట్రార్ సింహాచలం, జర్నలిజం విభాగం అధిపతి జ్యోతిర్మయిలు అభినందించి పురస్కారాన్ని కృష్ణమూర్తికి అందించారు. కృష్ణమూర్తికి అమెరికా పురస్కారం లభించడం పట్ల విశ్వవిద్యాలయం లోని జర్నలిజం విభాగం విద్యార్థులు అభినందలు తెలియజేశారు.



# సీనియర్ జర్నలిస్టు బండి సత్యప్రసాద్ మృతి



సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బండి సత్యప్రసాద్ గుండెపోటుతో జులై 19వ తేదీన మరణించారు. ఆయన గుండెపోటుకు గురవడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఆయన మృతి చెందారు. సత్య ప్రసాద్ ప్రజాశక్తి, ఆంధ్రప్రభ, సన్ న్యూస్ పత్రికల్లో పనిచేశారు. ప్రస్తుతం సిబిఆర్ న్యూస్ ఛానల్‌లో పనిచేస్తున్నారు. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.

# సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరెడ్డి మృతి



గురజాలకు చెందిన సీనియర్ పాత్రికేయుడు అమ్మిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జూలై 15వ తేదీ మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మండల రిపోర్టర్ గా ఆయన పనిచేశారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పల్నాడు జిల్లా కన్వీనర్ బి ఎన్ ప్రసాద్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.

# హక్కులు దుర్వినియోగం చేస్తే రక్షణ కల్పించలేం

అరెస్టు నుంచి తనకు రక్షణ కల్పించాలని కార్టూనిస్ట్ హేమంత్ మాలవ్య సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. అతనికి అరెస్టు నుంచి రక్షణ కల్పించడానికి నిరాకరించింది. కొందరు కళాకారులు, కార్టూనిస్టులు, స్టాండ్ అప్ కమెడియన్లు ఈమధ్య భావ ప్రకటన స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ ఆర్ఎస్ఎస్పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండడంతో కార్టూన్స్ హేమంత్ మాలవ్యపై గతంలో కేసు నమోదయింది. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలంటూ ఆయన వేసిన పిటీషన్ను విచారించిన సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ ఆర్ఎస్ఎస్ పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండడంతో కార్టూన్స్ హేమంత్ మాలవ్య పై కేసు నమోదయింది. మధ్యప్రదేశ్ హైకోర్టులో అతడు ముందస్తు బయలు పిటిషన్ వేయగా జులై మూడోన పిటిషన్ విచారణ జరిపిన న్యాయస్థానం కార్టూన్ గీయడంలో ఆయన విచక్షణ లేకుండా ప్రవర్తించాడని పేర్కొంటూ దానిని తోసిపిచ్చింది. దీంతో మాలవ్య సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దేశంలో కోవిడ్ ప్రభావం ఎక్కువగా ఉన్న సమయంలో ఈ కార్టూన్ ప్రచురితమైందని హేమంత్ మాలవ్య సుప్రీంకోర్టుకు తెలిపారు. ఆ సమయంలో వ్యాక్సిన్ భద్రతపై వచ్చిన తప్పుడు సమాచారం ప్రజల ఆందోళనల నేపథ్యంలో ఒక రాజకీయ నాయకుడు పౌరునికి టీకాలు వేస్తున్నట్లు వ్యంగ్య చిత్రాన్ని గీసినట్టు పేర్కొన్నారు. ఇందులో ఎవరిని కించపరిచే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు.

# మీడియా, కమ్యూనికేషన్స్ డైరెక్టర్‌గా రత్నాకర్


పత్రికా సమాచార కార్యాలయ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్గా పి రత్నాకర్ జూలై 12న బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని కార్యాలయంలో చార్జ్ తీసుకున్న ఆయన ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్, ప్రెస్ రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియాకు డిప్యూటీ ప్రెస్ రిజిస్టార్ జనరల్గా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఇండియన్



ఇన్ఫర్మేషన్ సర్వీస్ సీనియర్ అధికారి అయిన రత్నాకర్ పిఐబిలో బాధ్యతలు స్వీకరించడానికి ముందు విజయవాడ సి బి సి ప్రాంతీయ కార్యాలయ డైరెక్టర్గా విధులు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్లోని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన వివిధ క్షేత్ర ప్రచార విభాగాలు, వార్తా విభాగాలలో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. విజయవాడ దూరదర్శన్ న్యూస్, ప్రాంతీయ వార్తల విభాగం, హైదరాబాద్ పిఐబి, కడపలో ఫీల్డ్ పబ్లిసిటీ డైరెక్టర్, అధిపతిగా కూడా పనిచేశారు. రాష్ట్రంలోని పి.ఆర్.జి.ఐకి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రచార కార్యకలాపాలు, క్షేత్ర ప్రచార కార్యకలాపాలు, ప్రింట్ మీడియా సంస్థలకు సంబంధించిన వివిధ కార్యకలాపాలను సమన్వయం చేస్తారని రత్నాకర్ తెలియజేశారు.

# సీనియర్ జర్నలిస్టు వీరా సత్యం కన్నుమూత


పాలకొల్లు నాగరాజు పేటలో నివసిస్తున్న సీనియర్ జర్నలిస్ట వీరా సత్యనారాయణ(90) జూలై 15వ తేదీ కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోభారంతో అనారోగ్యంతో బాధపడుతున్న వీరా సత్యం మంచానికే పరిమితమయ్యారు. ఎస్ వీరాగా ప్రసిద్ధి చెందిన వీరా మూకీ సినిమాలకు, హిందీ సినిమాలకు తెలుగు డబ్బింగ్ చెప్పడంలో దిట్ట. ఆ విధంగా ఆయన ప్రేక్షకుల మన్ననలు పొందారు. సత్యం పెద్ద కుమారుడు ఏలూరు సిఆర్ఆర్ కళాశాల అధ్యాపకునిగా పనిచేస్తూ 2018లో మృతి చెందగా గత యేడాది ఆగస్టులో సతీమణి చనిపోయారు. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పశ్చిమగోదావరి జిల్లా కన్వీనర్ గుండా రామకృష్ణ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.



# మీడియా పాత్ర ఎంతో కీలకం

### మైలవరం ఎపిడబ్ల్యుజెఎఫ్ మహాసభ





సమాజంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు, ప్రభుత్వానికి సంధానకర్తలుగా జర్నలిస్టులు పనిచేస్తారని పలువురు వక్తలు పేర్కొన్నారు. జులై 13న ఇబ్రహీంపట్నంలో ఏపీడబ్లుజెఎఫ్ మైలవరం నియోజకవర్గ మహాసభ, ప్రజా ప్రెస్ క్లబ్ ప్రమాణస్వీకార సభ జరిగింది. జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ (గాంధీ ) మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టు తన వృత్తిలో విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని కోరారు. వాస్తవాలను తెలుసుకొని వార్తలు రాసే జర్నలిస్టులకు సమాజంలో మంచి గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. రాజకీయాల్లో పోటీతత్వం ఎలా ఉందో అదే విధంగా జర్నలిజంలో కూడా పోటీతత్వం ఉండాలని అప్పుడే సమాజానికి అవసమైన వార్తలు ప్రచురణలోకి వస్తాయని వివరించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య మాట్లాడుతూ జర్నలిస్టులు  వాస్తవాలను ప్రచారం చేసి విలువలు కాపాడుకోవాలని, అదే విధంగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సంధానకర్తలుగా ఉండాలని సూచించారు. వార్తలు ప్రచురణ చేసేటప్పుడు వాటి వెనుక ఉన్న ఘటనలను కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఇబ్రహీంపట్నం సీఐ చంద్ర శేఖర్ మాట్లాడుతూ శాసన, న్యాయ, కార్యనిర్వాహక శాఖల పని తీరుపై మీడియా నిఘా ఉంటేనే సమర్థవంతంగా పని చేస్తాయని వివరించారు. పోలీసు శాఖ, మీడియా మధ్య సమన్వయం ఎంతో అవసరమని తెలిపారు. జనసేన ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి జర్నలిస్ట్ సమాజ అభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు. ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏపీడబ్లుజెఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎంబి నాథన్, జిల్లా అధ్యక్షులు కె. కలిమిశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, మీడియా సిబ్బందికి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్ష, కార్యదర్శులు చుట్టుకుదురు శ్రీనివాస్, రావి ఫణి, కౌన్సిలర్లు వాసు, టీడీపీ నాయకులు మైలా సైదులు, జల్లి కాంతారావు, విజయవాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉమామహేశ్వరావు, ఎపిడబ్ల్యుజెఎఫ్ నగర నాయకులు శేఖర్ జర్నలిస్టు మిత్రులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# రైతు నేస్తం పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

రెండు తెలుగు రాష్ట్రాలలో వ్యవసాయ కుటుంబ మాసపత్రిక రైతు నేస్తం పురస్కారం పురస్కారాలు-2025 అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తుందని ఆ ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. రైతు నేస్తం మాసపత్రిక 21వ వార్షికోత్సవంలో ప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్త పద్మశ్రీ డాక్టర్ ఐవి సుబ్బారావు పేరిట ఏటా సెప్టెంబర్‌లో ఆ రంగంలో కృషి చేస్తున్న శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, విస్తరణ అధికారులతో పాటు సాగులో నూతన ఆవిష్కరణలు చేసిన వారికి ఈ పురస్కారాలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులను రైతు నేస్తం వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని దానికి పరిశోధనా వ్యాసాలు, సాగు అనుభవాలను జోడించి ఆగస్టు 31 లోగా ఎడిటర్ రైతు నేస్తం 6-2-959, దక్షిణ భారత హిందీ ప్రచార సభ కాంప్లెక్స్, ఖైరతాబాద్, హైదరాబాద్ 500004 లేదా రైతు నేస్తం ఫౌండేషన్ డోర్ నెంబర్ 8-198 గ్రామం వట్టిచెరుకూరు మండలం గుంటూరు జిల్లా 522 017 చిరునామాకు లేదా ఎడిటర్ ఎట్ ది రేట్ రైతు నేస్తం డాట్ ఇన్ కు మెయిల్ చేయవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు 9705383666, 9676797777 నంబర్లలో కూడా సంప్రదించవచ్చని చెప్పారు.

# కార్టూనిస్టు హరికృష్ణకు జాతీయ బహుమతి

ఉయ్యూరు మండలంలోని కలువపాముల గ్రామానికి చెందిన ప్రముఖ కార్టూనిస్టు నాగేశ్వరరావు హరికృష్ణకు జాతీయస్థాయి పోటీల్లో రెండవ బహుమతి లభించింది. కార్టూన్ వాచ్ మాసపత్రిక ఆధ్వర్యంలో చత్తీస్గఢ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ సహకారంతో ధూమపానం, మద్యపానం గొప్పతనం కాదు అనే అంశంపై జాతీయ కార్టూన్ పోటీలో హరికృష్ణ గీసిన కార్టూన్ కు రెండవ బహుమతి లభించింది.. కార్టూన్ వాచ్ మాసపత్రిక సంపాదకులు త్రయంబక్షర్మ చేతులమీదుగా ఈ బహుమతిని ఆయన అందుకున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని హరికృష్ణ మాట్లాడుతూ పోటీ నిర్వహకులకు, పోటీ న్యాయ నిర్ణయతలకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో హరికృష్ణ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక బహుబతులు అందుకున్నారు. హరికృష్ణ కార్టూన్స్ అనే పేరుతో కార్టూన్ల పుస్తకాన్ని వెలువరించారు. సోషల్ మీడియా వేదికల్లో ఆయనకున్న ఫాలోయింగ్ ను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ అవార్డు కూడా ఇచ్చింది.

# తుని నియోజకవర్గ కమిటీ ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తుని నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం జులై 12న రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు, న్యాయసలహాదారుగా సీనియర్ జర్నలిస్ట్ బోడపాటి సతీష్ కుమార్ వ్యవహరిస్తారు. నూతన కమిటీ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ వాసా ధర్మరాజు (మహా న్యూస్), ఉపాధ్యక్షులుగా పడాల ప్రసాద్ (సాక్షి టీవీ), కార్యదర్శిగా లంక సత్తిబాబు (6టీవీ), సంయుక్త కార్యదర్శిగా ఆర్ బుచ్చిరాజు (4టీవీ), కోశాధికారిగా జీవివి ప్రసాద్ (ప్రజాశక్తి), కార్యవర్గ సభ్యులుగా కే. ప్రకాష్ (18న్యూస్, రాజ్ న్యూస్), కర్రీ జై మణి (న్యూస్ 1), ఏ. అచ్చారావు (ఎపి45 న్యూస్), ఎం వెంకట్ (మెగా న్యూస్), జి అప్పలకొండ (జె ఎల్ న్యూస్), త్రీ లోవ (ఎసి టి టీవీ)లు ఎన్నికయ్యారు.



# ప్రహసనంలా జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీ



**పోతుమహంతి నారాయణ్**
విశాఖపట్నం

ప్రతీ ఏటా జూన్ నెల వచ్చిందంటే చాలు జర్నలిస్టులు తమ పిల్లలు చదువుతున్న విద్యాసంస్థల్లో ఫీజుల రాయితీ కోసం రాష్ట్రంలోని 26 జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, డీఆర్వోలు, డీఈవోల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు అంతంతమాత్రంగానే ఉండడంతో జర్నలిస్టు సైతం అప్పో సప్పో చేసి తమ పిల్లలను ప్రైవేట్ స్కూల్స్‌లో చదివించక తప్పని పరిస్థితి ఏర్పడింది. అయితే జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ విషయమై ప్రతీ ఏటా జర్నలిస్టుల సంఘాలు కలెక్టరేట్ల మెట్లు ఎక్కి దిగక తప్పడం లేదు. పదే, పదే వినతి పత్రాలు ఇస్తే తప్ప జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదు. ఇక కొన్ని జిల్లాల్లో ఈ వెసులు బాటు కల్పిస్తున్నప్పటికీ మరి కొన్ని జిల్లాల్లో అధికారులు స్పందించడం లేదు. ఇక 50శాతం ఫీజు రాయితీ లెటర్లు పొందిన జిల్లాల్లో వాటిని ప్రైవేట్ స్కూల్స్‌కు సమర్పిస్తున్న సందర్భాల్లో కొన్ని యాజమాన్యాలు సజావుగా స్పందిస్తున్నప్పటికీ మరికొంతమంది మొండికేస్తున్నారు. ప్రభుత్వం నుంచి తమకు ఎటువంటి ప్రోత్సాహం లేని నేపథ్యంలో 50శాతం ఫీజులు తగ్గించుకొని మీ పిల్లలకు ఎందుకు అడ్మిషన్లు ఇవ్వాలని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఉదారంగా ఇవ్వడం తప్ప జిల్లా విద్యాశాఖ తమకు చేసిన మేలు ఏమిటని తిరిగి ప్రశ్నలు వేస్తున్నారు. ఇటువంటి సందర్భాల్లో విషయాన్ని డీఈఓల దృష్టికి తీసుకు వెళుతున్నప్పటికీ ప్రయోజనం ఉండడం లేదు. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు అధికారుల ఒత్తిడికి తలొగ్గుతున్నప్పటికీ మరికొన్ని సంస్థల తీరు గమనిస్తే జిల్లా కలెక్టర్ల ఉత్తర్వులు నీటి బుడగలే అవుతున్నాయి. దీనికి తోడు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలోనే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం ఈ రాయితీ అమలు పరచలేమని కోర్టుకు వెళ్లినట్టు తెలిసింది. కోర్టు వ్యవహారం ఎంతవరకు వచ్చిందీ తెలియదు. గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టుల పిల్లల చదువుకు యాభై శాతం రాయితీని విద్యాశాఖ కమిషనరేట్ నుంచి ఉత్తర్వులు ఇచ్చి తరువాత ఉపసంహరించుకున్నారు. దీనికి కారణం చెప్పగలవారు లేరు. జిల్లా కలెక్టర్ల ఆదేశం మేరకు డిఈవోలు ఉత్తర్వులు ఇస్తున్నప్పటికీ వాటి అమలు అంతంత మాత్రమే. తమ పిల్లల కోసం జర్నలిస్టులు ప్రతీ ఏటా అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసే పరిస్థితి కంటే ప్రభుత్వమే ముందుకు వచ్చి ఫీజు రాయితీని భరించినట్లయితే ఈ పరిస్థితి ఉండదు. తల్లికి వందనం పథకం జర్నలిస్టులకు కూడా వర్తింప చేస్తే ఎంతో కొంత మేలు కలుగుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ లు ఈ విషయమై దృష్టి పెట్టి జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీ విషయమై ఒక కార్యక్రమాన్ని తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కోరుతోంది. పట్టణాలతో పోల్చి చూస్తే మండలాల్లో జర్నలిస్టుల పిల్లలు పదుల మీదనే ఉంటారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటిస్తున్న నేపథ్యంలోవృత్తినే నమ్ముకొన్న జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితిని ప్రభుత్వం గమనించి ఫీజుల విషయమై ఉదారంగా ముందుకు రావాలని కోరింది. ప్రతీ ఏటా ఫీజు రాయితీ విషయమై కలెక్టర్లు,డీఈవోల చుట్టూ ప్రదక్షిణలు చేసే కంటే ప్రభుత్వం ఒక కార్యాచరణ ప్రణాళికను అమలు చేయడంతో పాటు శాశ్వత ప్రాతిపదికన ఇందుకు తగిన ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.ప్రభుత్వం ఈ దిశలో అడుగులు వేసి జర్నలిస్టులు, వారి పిల్లలకు చేయూత నివ్వాలని కోరింది.

# జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం



కాకినాడలో జులై 4న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కాకినాడ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. వాతాడ నవీన్ రాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫెడరేషన్ చేపట్టిన చర్యల గురించి, చేసిన ఆందోళనలు, ఉద్యమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు మాట్లాడుతూ జూన్ 9, 11 తేదీలలో జర్నలిస్టుల సమస్యల సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రకాలుగా నిరసనలను నిర్వహించామన్నారు. జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, దానికి సంబంధించి 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు తెలియజేశామన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి జూన్11న రాష్ట్ర రాజధాని నుంచి మండల కేంద్రం వరకు డిమాండ్స్ డే నిర్వహించి మంత్రులకు, అధికారులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి, అక్రిడిటేషన్ సమస్యల కొరకు, దేశంలో 14 రాష్ట్రాలలో జర్నలిస్టులకు పెన్షన్ అమలవుతూ ఉంటే మన తెలుగు రాష్ట్రాలలో పెన్షన్ అనేది పెన్షన్ అమలుకు కార్యరూపం దాల్చలేదని, పెరిగిన మీడియాకు అనుగుణంగా మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. దీనిపై సమాచార శాఖ మంత్రిని కలిసి వివరంగా చర్చించామని, దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. సచివాలయంలో జర్నలిస్టు సంఘాల అన్నింటితో ఒక సమావేశం ఏర్పాటు చేసి విధివిధానాలు రూపొందిస్తామని తెలియజేశారన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టుల ఇళ్లకు సంబంధించి జీవో విడుదల అయిందని ఆ జీవోకు సంబంధించి జర్నలిస్టుల ఇంటిస్థలం కోసం దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం దానిపై ఇంటి స్థలంతో పాటు ఇల్లును కట్టించే ప్రయత్నం పై కసరత్తు చేస్తుందని మంత్రి తెలియజేశారన్నారు. పనిచేస్తున్న మీడియాను బట్టి జర్నలిస్టులకు రాజకీయరంగులు పులుముతున్నారని, రాజకీయ వ్యవస్థ అటువంటి ప్రయత్నాలు మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిజాన్ని కాపాడేందుకు, జర్నలిస్టును రక్షించేందుకు ప్రభుత్వంతో పాటు ఇతర రాజకీయ పార్టీలు తోడ్పడాలని కోరారు. జర్నలిస్టులు కూడా వృత్తి బాధ్యతను నిర్వర్తించే క్రమంలో మనమార్గం నుంచి పక్కకు జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. దేశంలోని 14 రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలవుతున్నదని, మనరాష్ట్రంలో కూడా జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో జర్నలిస్టుల ఇంటిస్థలం కోసం రాష్ట్రవ్యాప్తంగా 600 నుండి 650 ఎకరాల స్థలం సరిపోతుందని, అలా చూసుకున్న మండలానికి అరెకరం నుండి ఎకరం వరకు సరిపోతుందన్నారు. ఒక నియోజకవర్గానికి లక్షలలో ప్రజలకు న్యాయం చేసే ప్రజాప్రతినిధులు జిల్లాలో మొత్తంగా 500 నుండి 600 మంది జర్నలిస్టులు ఉన్న ఏమి చేయలేకపోతున్నారన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఏపీడబ్ల్యూజేఎఫ్ తో పాటు జర్నలిస్టులంతా కలిసి పనిచేయాలని కోరారు. కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణులు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు, జర్నలిస్టుల సమస్యలపై చర్చించి జిల్లాలో ప్రధానంగా ఉన్న సమస్యలపై వివరణ ఇచ్చారు. ఇటీవల కాలంలో వివిధ ప్రమాదాలకు గురైన ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వం కలిగిన జర్నలిస్టులకు ఆర్థిక సహాయ చెక్కులను ముఖ్యఅతిథి చేతుల మీదుగా అందజేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షులు అల్లుమల్లు ఏలియా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై ఎప్పుడు చిత్తశుద్ధితో పోరాటం చేసే ఏపీడబ్ల్యూజేఎఫ్ మునుముందు కూడా మరిన్ని పోరాటాలు చేసి జర్నలిస్టులకు న్యాయం చేయాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు తన శక్తి మేరకు ఎంతవరకు ఫీజు విషయంలో తగ్గించగలిగితే అంతవరకు మాట్లాడి చేపిస్తానని ఆగస్త్య స్కూల్‌కి సంబంధించి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రామకృష్ణ, రాష్ట్ర సభ్యులు ఎండి అధికార్, ఎస్.కె మున్ని, శ్రీనివాస్, శ్రీహరి రాజు, జిల్లా కమిటీ సభ్యులు బాబి, సత్తిబాబు, జి శోభన్, డి శ్రీధర్, బాబురావు, మల్లేశ్వరరావు, రాజు, వల్లూరి నానాజీ, పుర్రె త్రినాథ్, సత్య, రెడ్డి, స్టాలిన్, లోవరాజు, ప్రవీణ్, రాము, రాంబాబు, కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# వీడియో జర్నలిస్ట్‌కు ఫెడరేషన్ ఆర్థిక సాయం



కాకినాడకు చెందిన సీనియర్ వీడియో జర్నలిస్టు మల్లాడి సుమన్‌కు ఇటీవల తీవ్ర కాలు  ఇన్ఫెక్షన్ జరిగి ప్రస్తుతం కాకినాడ ట్రస్ట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మొదటి సర్జరీ విజయవంతంకాగా మరో సర్జరీ కొన్ని రోజుల తర్వాత చేస్తారని ట్రస్ట్ ఆసుపత్రి వర్గాలు తెలియజేశాయి. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్‌లు జులై 16న ట్రస్ట్ ఆసుపత్రికి వెళ్లి సుమన్ పరామర్శించారు. ఈ సందర్భంగా నవీన్ రాజ్ మాట్లాడుతూ జర్నలిస్టులు అందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, నిన్న మొన్నటి వరకు అందరితో చురుగ్గా ఉండే వీడియో జర్నలిస్ట్ సుమన్  కుడికాలు పూర్తిగా ఇన్ఫెక్షన్ తో ఉందని, సరైన సమయానికి ఆసుపత్రిలో చేరడంతో పెద్ద ప్రమాదమే తప్పిందన్నారు. సుమన్ పూర్తిగా బెడ్‌కు పరిమితం కావడంతో అనేక ఇబ్బందులు ఉంటాయని సుమన్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు దూళ్ళ శ్రీధర్, సత్య, పురె త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి




వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి బంగారుపాలెం పర్యటనలో భాగంగా చిత్రీకరణ నిమిత్తం వచ్చిన ఆంధ్రజ్యోతి చిత్తూరు సీనియర్ ఫోటో జర్నలిస్ట్ శివకుమార్ పై దాడి చేసినవారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఎపిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు కవరకుంట్ల జయరాజ్ జిల్లా అధ్యక్షుడు డి ప్రకాష్ డిమాండ్ చేశారు. ఫోటోగ్రాఫర్ పై దాడిని నిరసిస్తూ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ  బంగారుపాలెం మామిడికాయల యార్డ్ వద్ద ఫోటోలు తీస్తున్న ఫోటోగ్రాఫర్‌ను కొట్టడం, కెమెరాకు సంబంధించి మెమరీ కార్డుని లాక్కోవడం దారుణం అన్నారు. దాడి చేసిన వారిపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దర్యాప్తు చేసి దాడులకు కారణమైన వారిని అరెస్ట్ చేయాలని కోరారు. జర్నలిస్టులో రక్షణ కోసం ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఓ ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించాలని కోరారు. మీడియా కమిషన్ ఏర్పాటు చేయడం వల్ల ఇలాంటి దాడులను నివారించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపిడబ్ల్యూజేఎఫ్ చిత్తూరు జిల్లా కోశాధికారి కృపానందరెడ్డి చిత్తూరు నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఏ కేశవులు, బాలసుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శులు ఉభేంద్రన్, ప్రసాద్, కోశాధికారి నాగరాజు సీనియర్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు మంజునాథ్, మురళి దాము, సిఐటియు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భావప్రకటన స్వేచ్ఛపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

భావప్రకటన స్వేచ్ఛపై కోర్టులు ఇప్పటికే వివిధ సందర్భాలలో పలు కేసుల్లో దాని ప్రాధాన్యం వివరిస్తూ తీర్పులిచ్చాయి. రాజ్యాంగం ప్రసాదించిన భావప్రకటన స్వేచ్ఛను నేరంగా పరిగణించే ధోరణి ఇటీవలకాలంలో పెచ్చు పెరుగుతున్నది. రాజ్య వ్యవస్థను విమర్శిస్తే అది రాజద్రోహ నేరంగా పరిగణించి కేసు పెడుతున్నారు. అభిప్రాయ వ్యక్తీకరణ నేరం కాదని, పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఆ వ్యాఖ్య అర్హతను నిర్ణయించాల్సి ఉంటుందని ఇటీవల సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. (ఆర్టికల్ 19(1)(ఎ) – భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు)

సుప్రీంకోర్టు తాజాగా వెలువరించిన ఇమ్రాన్ ప్రతాప్‌గఢి వర్సెస్ గుజరాత్ ప్రభుత్వం కేసు తీర్పు భావప్రకటన స్వేచ్ఛను మరింత బలపరిచేలా ఉంది. ఈ తీర్పు ప్రకారం, వ్యక్తిగత భావప్రకటనా స్వేచ్ఛ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసేముందు, ప్రాథమిక విచారణ జరిపి, అది నిజమైన నేరమా లేక కేవలం అభిప్రాయాల వ్యక్తీకరణమేనా అనే విషయం తేల్చాలి.

**తీర్పులోని ముఖ్యాంశాలు:**

1. భావప్రకటన స్వేచ్ఛ అనేది ప్రజాస్వామ్యంలో కీలకం:

వ్యక్తుల ఆలోచనలను, అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచే హక్కు లేకుంటే, ప్రజాస్వామ్యం అసలు ఉద్దేశం నెరవేరదు.

ఈ హక్కు లేకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ద్వారా హామీ ఇచ్చిన "గౌరవప్రదమైన జీవితం" సాధ్యం కాదు.

న్యాయవ్యవస్థ అభిప్రాయాలను సమర్థించనంత మాత్రాన, వాటిని నేరంగా పరిగణించలేమని కోర్టు స్పష్టం చేసింది.

2. పోలీసు వ్యవస్థ ఆచరణలో ఏమి చేయాలి?

ఎవరైనా వ్యక్తిగత అభిప్రాయం చెప్పినందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ముందు,

1 ఆ అభిప్రాయాలు రాజ్యవ్యతిరేకమా?

2 నేరానికి ప్రేరేపించేలా ఉన్నాయా?

3 లేక సింపుల్‌గా ఒక అభిప్రాయ ప్రదర్శన మాత్రమేనా?

అన్న విషయాలను ముందుగా పరిశీలించాలి.

వెంటనే కేసు నమోదు చేయకుండా, ప్రాథమిక విచారణ జరిపి, అది నిజమైన నేరమా లేక వాగ్దాటా మాత్రమేనా అనే విషయం తేల్చాలి.

3. అభిప్రాయాలను నేరంగా చిత్రీకరించడం తగదు:

వ్యక్తులు తమ అభిప్రాయాలను వెల్లడించడమే నేరంగా పరిగణిస్తే, ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది.

నేరపూరిత ఉద్దేశ్యంతో కూడిన ప్రసంగం, సాధారణంగా చేసిన వ్యాఖ్యలు మధ్య తేడా గుర్తించాలి.

**కోర్టు ముఖ్యమైన వ్యాఖ్యలు:**

"కేవలం ఎవరైనా తాము ఇష్టపడని మాటల్ని విన్నారన్న కారణంతో దానిని నేరంగా చిత్రీకరించలేరు!"

"పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసేముందు భావప్రకటన స్వేచ్ఛ హక్కును గౌరవించాలి."

''వ్యక్తిగతంగా ఒక న్యాయమూర్తి ఓ అభిప్రాయాన్ని ఇష్టపడకపోవచ్చు. కానీ రాజ్యాంగ హక్కును హరించలేరు!"

తీర్పు ద్వారా సమాజానికి లాభం ఏమిటి?

ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా చెప్పుకునే హక్కు మరింత బలపడింది.

మీడియా, సామాజిక కార్యకర్తలు, సామాన్య పౌరులు అకారణంగా కేసుల బారిన పడకుండా ఉండటానికి ఇది రక్షణ కల్పిస్తుంది.

ఈ తీర్పు బలవంతపు ప్రభుత్వ దోపిడీని, భిన్నాభిప్రాయాలను అణగదొక్కే ప్రయత్నాలను అడ్డుకుంటుంది.

**సారాంశం:**

ఈ తీర్పు భావప్రకటన స్వేచ్ఛకు మరింత బలం చేకూరుస్తుంది. పోలీస్ శాఖ విచక్షణగా వ్యవహరించాలని, ప్రతి విమర్శను నేరంగా ముద్రించరాదని కోర్టు స్పష్టంగా తెలిపింది.

ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా మాట్లాడే హక్కు ఉందని, అది రాజ్యాంగ పరిరక్షణలో ఉందని కోర్టు తేల్చిచెప్పింది. ఎదుటివ్యక్తి మాట్లాడిన అభిప్రాయాన్ని అంగీకరించనివారు అది తమ మనోభావాలను దెబ్బతీస్తున్నట్టుగా భావించి కేసులు వేస్తున్న పరిస్థితి నేడు వివిధ సందర్భాలలో కనిపిస్తున్నది. ఇటువంటి పరిస్థితిలో పోలీసు వ్యవస్థ మరింత జాగరూకతతో వ్యవహరించాల్సి ఉంది. సమాజంలో వైషమ్యాలు పెచ్చుపెరగకుండా చూడడంతో పాటు అనవసరపు వివాదాలకు కూడా ఆస్కారం ఇవ్వరాదు. స్వేచ్ఛను దుర్వినియోగం చేసే సందర్భాల ప్రస్తావనకు సంబంధించి కూడా వివిధ కేసులు ఉన్నాయి.

# జర్నలిస్టుల వైద్య పరీక్షలకు ఏర్పాట్లు



విశాఖపట్నం జిల్లా జర్నలిస్టులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటుగా వారి పిల్లలకు స్కూల్ ఫీజుల్లో 50%రాయితీ కూడా ఇవ్వడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ తెలిపారు. ఇటీవల జరిగిన యోగాంధ్ర కార్యక్రమం దిగ్విజయం అయిన సందర్భంగా ఫెడరేషన్ కార్యదర్శి గంట్ల శ్రీను బాబు ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టు నాయకులు, జర్నలిస్టులు జులై1న కలెక్టర్ హరేంద్ర ప్రసాద్‌ను శాలువ, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి సింహాద్రి అప్పన్న చిత్ర పటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా ప్రెసిడెంట్ పోతుమహంతి నారాయణలు కలెక్టర్‌తో మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని, గత ఏడాది అపోలో కార్పొరేట్ ఆసుపత్రిలో నిర్వహించడం జరిగింది అని ఈ ఏడాది కూడా మంచి కార్పొరేట్ ఆసుపత్రిలో నిర్వహించాలని కలెక్టర్‌ను కోరారు. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టామని ఇప్పటికే సంబంధిత విభాగం అధికారులకు ఆ బాధ్యత అప్పగిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.

జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజు రాయితీ కల్పించాలని ఇప్పటికే వినతి పత్రం అందించామని కలెక్టర్ కు వివరించగా ఫీజు రాయితీ కల్పించడానికి తగిన ఆదేశాలు ఇచ్చామన్నారు. నేడో రేపో జిల్లా విద్యా శాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పీ నారాయణ్, జీ శ్రీనివాస రావు, బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ కార్యదర్శి కింతాడ మదన్, స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీఎస్ జగన్మోహన్, కార్యనిర్వాహక సభ్యుడు అరుణ్ కుమార్, సభ్యుడు రమణ

# ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతి



జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయించాలని ఎపిడబ్ల్యూజేఫ్ ఆధ్వర్యంలో ఎమెల్యే పార్థసారథికి వినతి పత్రం అందజేశారు. బనగానపల్లెలోని ఎమెల్యే క్యాంప్ కార్యాలయంలో జూన్ 27న గౌరవ అధ్యక్షులు నాగరాజు, అధ్యక్షులు బసవరాజు, కార్యదర్శి చంద్రమోహన్, ఉ పాధ్యక్షులు ఉరుకుందప్ప, విజయ్‌లు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇంటి స్థలాల సమస్య చాలాయేళ్లుగా అపరిష్కృతంగా ఉందని, ఎన్నికల సమయంలోనే జర్నలిస్టులకు ఇంటి స్థలం కేటాయిస్తామని ఇచ్చిన హామీతో అందరూ ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.వారికి స్థలాల కేటాయింపు చేయడంతో పాటు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు కేటాయించేందుకు వీలుగా ప్రభుత్వం తగిన ఉత్తర్వులు జారీ చేయాలని తెలిపారు. ఇళ్లు కట్టుకునేందుకు తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరారు. గతంలో ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చి స్థలాలు చూపలేదని, ఇప్పటికైనా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు కలెక్టర్ గుర్తించిన అక్రిడేషన్ కార్డు దార్లకు గత ప్రభుత్వంలో రైల్వే పాసు ఇవ్వకుండా కాలయాపన చేశారని, కూటమి ప్రభుత్వంలోనైనా రైల్వే పాసును ఏర్పాటు చేసేలా రైల్వే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని కోరారు.. ఎమెల్యే పార్థసారథి సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నారు..ఈ కార్యక్రమంలో ఎ పి డబ్ల్యూ జే ఫ్ నాయకులు మల్లికార్జున, యువరాజ్, మురళీకృష్ణ, ఖాన్, భీమా, రఘునాథ్ రెడ్డి, సుంకన్న, వీరేష్, చంద్రయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా మార్గదర్శకాలు

మీడియాలోపనిచేసే విడియో జర్నలిస్టు తనకు కనిపించిన, అనిపించిన విడియోను తీయవచ్చా? అది చట్టబద్ధం అవుతుందా అనే అంశంపై మనకున్న అధికారాలు, పరిమితుల గురించి క్లుప్తంగా తెలుసుకుందాం.

మీడియాలో పని చేసే వీడియో జర్నలిస్టుకు అనుమతి లేకుండా ప్రైవేట్ వ్యక్తుల వీడియో తీయగలరా? వారికి అధికారాలు పరిమితులు ఉన్నాయి.

ఏ సందర్భాల్లో వీడియో తీయవచ్చు?

1. పబ్లిక్ ప్రదేశాల్లో:

వీధి, పార్క్, బస్‌స్టాండ్, రోడ్‌లు వంటి బహిరంగ ప్రదేశాల్లో వ్యక్తుల వీడియో తీయడం చట్టరీత్యా అనుమతి ఉంది. (ఉపయోగం వార్తా లక్ష్యం అయితే)

అయితే, వ్యక్తుల గోప్యతను అవమానించేలా వీడియో తీసినట్లయితే అది వ్యక్తిగత గోప్యతకు భంగంగా పరిగణించవచ్చు.

ఉదా: రక్తగాయాలతో ఉన్న వ్యక్తిని అనుమతి లేకుండా క్లోజప్‌లో చూపించడం.

2. ప్రైవేట్ ప్రదేశాల్లో:

ఇంటి లోపల, ప్రైవేట్ కార్యాలయం, ఆసుపత్రి, మాల్, స్కూల్ వంటి ప్రైవేట్ ప్రదేశాల్లో అనుమతి లేకుండా ప్రవేశించి వీడియో తీయడం చట్టవిరుద్ధం. భద్రతా సిబ్బంది లేదా ప్రాపర్టీ ఓనర్ అనుమతి తప్పనిసరి.

ఏ సందర్భాల్లో తీయరాదు? (పరిమితులు)

1. గోప్యత హక్కు ఉల్లంఘన: ఒక వ్యక్తి స్వేచ్ఛగా ఉండే హక్కును మీడియా ఉల్లంఘించకూడదు.

ఉదా: ఒక అమ్మాయి నడుస్తుండగా, దానిని ప్రత్యేకంగా ఫోకస్ చేయడం. రోగి అనుమతి లేకుండా ఆసుపత్రిలో వీడియో తీయడం.

2. బ్లాక్ మెయిల్, పరువునష్టం కలిగించే ఉద్దేశంతో వీడియో తీయడం: ఇది సెక్షన్ 499, 500 ప్రకారం శిక్షార్హం.

3. మానవ హక్కుల ఉల్లంఘన:

బాలింతలు, మైనర్లు, బాధితులు మొదలైన వారి అనుమతి లేకుండా వారి ఫేస్, పేరు బయట పెట్టడం పోస్కో చట్టం ప్రకారం నేరం.

4. కోర్టు ప్రాంగణం / నిషేధిత ప్రాంతాల్లో వీడియో తీయడం: కోర్టులు, సైనిక శిబిరాలు, కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఫోటో లేదా వీడియో తీసేందుకు చట్టపరమైన నిషేధం ఉంటుంది

చట్టపరమైన మార్గదర్శకాలు

1. సుప్రీంకోర్టు – వ్యక్తిగత గోప్యత హక్కు (2017 – పుట్టుస్వామి తీర్పు):

ప్రతి వ్యక్తికి తన ప్రైవసీ పరిరక్షించుకునే హక్కు ఉంది. మీడియా కూడా దీన్ని ఉల్లంఘించకూడదు.

2. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా – జర్నలిస్టు విధి నిర్వహణ మార్గదర్శకాలు:

బాధితులను, పిల్లలను, గోప్యత అవసరమున్న వారిని చూపే ముందు అనుమతి తప్పనిసరి.

3. ఐ.టి.చట్టం 2000 – సెక్షన్ 66ఈ:

ఎవరి వ్యక్తిగత చిత్రాలు, వీడియోలు అనుమతి లేకుండా తీసి ప్రచురిస్తే 3 ఏళ్లు జైలు / జరిమానా వరకూ శిక్ష పడుతుంది.

మరింత వివరంగా తెలుసుకునేందుకు ఆయా చట్టాలలో పేర్కొన్న అంశాల గురించి అధ్యయనం చేయాలి.

# ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్‌పై దాడికి పుంగనూరులో నిరసన

బంగారుపాళ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ శివకుమార్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ పుంగనూరులో ఏపీడబ్ల్యూజేఎఫ్ కార్యదర్శి సలీమ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఎన్టీఆర్ కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నినాదాలతో ర్యాలీగా వెళ్లి, ఎమ్మార్వో రాముకు వినతిపత్రం అందజేశారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మొహమ్మద్ సైపుల్ల, అప్ప, జగన్, గిరి, ప్రజాశక్తి మురళి, జి ఆర్ మురళి, లోకేష్ ,ఉదయ్, పురుషోత్తం, కార్తీక్, సతీష్, కృష్ణమూర్తి, లవన్ కుమార్, విజయ్, ,జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నరసింహులు, ఏపీ అబ్దుల్ కలాం ట్రస్ట్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, ఎమ్మెస్ పి నియోజకవర్గం ఇంచార్జ్ నర్సింహులు, ప్రజా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ జర్నలిస్టులకు అండ ఫెడరేషన్



రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టులు సమస్యలను ఇప్పటికే కూటమీ ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ఫెడరేషన్ కార్యదర్శి గంట్ల శ్రీను బాబు అన్నారు.. జూన్ 24న మాడుగులలో నిర్వహించిన ఏపీ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మాడుగుల యూనిట్ సర్వ సభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అలాగే మరో పదకొండు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేయడం జరిగిందన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిలకు పెండింగ్ సమస్యలు నివేదించామన్నారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని వారిని కోరామన్నారు అలాగే గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు కూడా మెరుగైన సదుపాయాలు కల్పించాలని, అలాగే రైలు, బస్సు ప్రయాణాల్లో వారికి రాయితీ సదుపాయం కల్పించాలని కోరుతున్నామన్నారు. త్వరలోనే రాష్ట్ర మహాసభలు నిర్వహించి అందులో జర్నలిస్టులకు సంబంధించిన కీలక సమస్యలపై చర్చించి వాటిని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు.. జర్నలిస్టులంతా ఐక్యంగా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లపరెడ్డి వెంకట రాజారాం, మాజీ ఎంపీపీ మోదకొండమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, ఉప సర్పంచ్ శ్రీనాథ్ శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు ... ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఏ ఖాదర్, ఏపీ బీజేపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులుఎస్.కె భాష, విశాఖ



సిటీ ఫెడరేషన్ కార్యదర్శి జి శ్రీనివాసరావు, ఏపీ బీజే విశాఖ సిటీ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కే.మదన్ త´ ది త´ ం´ ు ల ు పాల్గొన్నారు. అనంతరం మాడుగుల నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.


# జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై దృష్టి



మీడియా కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయాలని ఏపీ వర్కింగ్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు కోరారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం తొలిసారిగా మీడియా కమిషన్ ఏర్పాటు చేశారని, అనంతరం ఎమర్జెన్సీ తర్వాత రెండో ప్రెస్ కమిషన్ ఏర్పాటు చేశారని, ఆ తర్వాత ఇప్పటివరకు మీడియా పరిస్థితుల అధ్యయనానికి ఎలాంటి ప్రయత్నం జరగలేదని ఇప్పటికైనా మీడియా కమిషన్ వేసి మీడియా పరిస్థితులను అధ్యయనం చేసేందుకు మీడియా కమిషన్ అవసరమని అన్నారు. ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశం జంగారెడ్డిగూడెంలో జరిగింది. స్థానిక సాయి బాలాజీ టౌన్షిప్ లోని మోహన్ న్యూట్రీషియన్ సెంటర్లో జరిగిన ఈ సమావేశంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల గురించి ప్రస్తావించారు. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తామని చెప్పిందని గుర్తు చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టాల రద్దును నిరసిస్తూ జూన్ 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ఆందోళన జరిగిందని, జూన్ 11న రాష్ట్రవ్యాప్తంగా మండల కేంద్రం నుంచి రాష్ట్ర రాజధాని వరకు డిమాండ్స్ డే పాటించినట్లు ఆయన చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమంపై దృష్టి సారించి ఫెడరేషన్ నిరంతరంగా పోరాటం చేస్తున్నట్టు ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కూడా హెల్త్ ఇన్సూరెన్స్ పథకం ఉందని ఆ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శ్రమ సదుపాయాన్ని కూడా వినియోగించుకునేందుకు వీలుగా కార్మిక శాఖ వద్ద జర్నలిస్టులు నమోదు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కార్యదర్శి శంకర్రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకు మేరకు జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. ఎన్నికల్లో గ్రామీణ ప్రాతికేయలకు మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చింది అన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అక్రిడిటేషన్ల జారీ విషయములో ఇప్పటికే జాప్యం జరిగిందని వెంటనే అక్రిడేషన్లు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశానికి ఏలూరు జిల్లా ఫెడరేషన్ అధ్యక్షుడు ఎస్కే జబీర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో చింతలపూడి నియోజకవర్గ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. చింతలపూడి నియోజకవర్గ ఫెడరేషన్ అధ్యక్షులుగా కే చిన్నారావు, కార్యదర్శి గొల్లమందల శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు కే రవి కిరణ్, కే సోమశేఖర్, సంయుక్త కార్యదర్శి కలపాల శ్రీనివాస్, డివిజన్ సెక్రెటరీ పిఎన్బి రామారావు, సభ్యులు వి ప్రసాద్, రాజు, కిషోర్, నక్క శ్రీను, అప్పారావు, కుమార్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## లీడర్ రిపోర్టర్ నాగేశ్వరరావు మృతి

సాలూరు పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, లీడర్ రిపోర్టర్ గర్భాపు నాగేశ్వరరావు మరణించారు. విశాఖపట్నంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఆయన గుండెపోటుతో జూలై 16వ తేదీ హఠాన్మరణం చెందారు. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పార్వతీపురం జిల్లా కన్వీనర్ ధవలేశ్వరం రవికుమార్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.



## జర్నలిస్టు శివకుమార్ మృతి

హైదరాబాద్‌లో సీనియర్ జర్నలిస్టుగా పనిచేసిన డి.శివకుమార్ జులై 1న హఠార్మరణం చెందారు. ఆయన మృతికి నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు తెలంగాణ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.




## సిరిసిల్ల టివి9 విలేకరి మృతి

సిరిసిల్ల టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ జులై 12న గుండెపోటుతో కన్నుమూశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ప్రసాద్ కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నది. ఆయన మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు తెలంగాణ శాఖ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## జర్నలిస్టు మహేందర్ మృతి

జనగామ జిల్లా కేంద్రంలో జర్నలిస్టుగా వనిచేస్తున్న ఆడెపు మహేందర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ తెలంగాణ శాఖ కన్వీనర్ ఎంఏ రవూఫ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ




సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## సీనియర్ ఫోటోగ్రాఫర్ నసీర్ మృతి



హైదరాబాద్‌లో మున్సిఫ్ డైలీ న్యూస్ పేపర్ సీనియర్ ఫోటోగ్రాఫర్ షేక్ నసీర్ జులై 16వతేదీ కన్నుమూశారు. ఆయన చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. నసీర్ సౌమ్యుడు. మంచి ఫోటో గ్రాఫర్. నసీర్ మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు తెలంగాణ శాఖ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. నసీర్ కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.

## సీనియర్ జర్నలిస్టు రవణ మాస్టారు మృతి

తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నూరంపూడి వెంకటరమణ మరణించారు. ఉపాధ్యాయునిగా, జర్నలిస్టుగా, కళాకారుడిగా రమణ మాస్టారు విశేషమైన సేవలు అందించారు. అత్తిలి ప్రాంతానికి చెందిన ఈయన గవర్నమెంట్ టీచర్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ అత్తిలి ఈనాడు విలేఖరిగా సుదీర్ఘ కాలం పాటు కొనసాగారు. అనంతరం తాడేపల్లిగూడెం లో చాలా కాలం ఈనాడు విలేఖరిగా పనిచేశారు. విజయవాడలో జూలై 17వ తేదీ తాడిగడప ప్రాంతంలో రోడ్డు



దాటుతుండగా వాహనం ఈయనను బలంగా ఢీకొట్టడంతో ఆయన తీవ్రంగా గాయపడి మృతి చెందారు. రమణ మాస్టారి మృతి పట్ల పశ్చిమగోదావరి జిల్లా కన్వీనర్ గుండా రామకృష్ణ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.




అనకాపల్లి




విజయవాడ



అనంతపురం




ఒంగోలు




చిత్తూరు




నరసరావుపేట




ఏలూరు




విజయవాడ




గుంటూరు




విజయనగరం

కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 44 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు కోడ్లు తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ జాతీయ కార్మిక సంఘాలతో పాటుగా నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు ఇచ్చిన పిలుపును పాటించి ఆందోళనలో పాల్గొన్న వివిధ జిల్లాలకు చెందిన ఫెడరేషన్ సభ్యులు

# ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్టుపై దాడి

చిత్తూరు జిల్లాలో బంగారుపాళ్యం మామిడికాయల యార్డు వద్ద ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్టుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జులై 9వ తేదీన దాడి చేశారు. దాడికి నిరసనగా చిత్తూరు జిల్లాలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు జరిగాయి. చిత్తూరు, పుంగనూరు, సదుంలలో ఫెడరేషన్ నియోజకవర్గ కమిటీల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. (వివరాలు లోపలి పేజీల్లో)



